తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

9 అక్టోబర్ 2024

సంపుటి : 02

సంచిక : 118

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## కాశ్మీర్‌లో కాంగ్రెస్ హవా



- నేషనల్ కాన్ఫరెన్స్‌కు 42 సీట్లు..కాంగ్రెస్‌కు 6
- ఒమర్ సిఎంగా ఏర్పడనున్న కొత్త ప్రభుత్వం

శ్రీనగర్,

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూ అండ్ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి మెజారిటీ మార్క్‌ను దాటి అధికార పీఠాన్ని ఖాయం చేసుకుంది. ఏకైక పెద్ద పార్టీగా -మిగతా 2 లో

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్

- ముచ్చటగా మూడోసారి హర్యానాలో ప్రభుత్వం
- 90 స్థానాల్లో 48 సీట్లు సాధించి సంపూర్ణ ఆధిక్యం
- మరోమారు విపక్షపాత్రకు పరిమితమైన కాంగ్రెస్



చండీఘర్,

హర్యానాలో ముచ్చటగా మూడోసారి బీజేపీ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరు ఊహించని విధంగా కాషాయ పార్టీ హ్యాట్రిక్ కొట్టింది. హర్యానాలోని మొత్తం -మిగతా 2 లో



## 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

- భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ఫైర్ వర్క్స్, లేజర్‌షోలతో ఆకట్టుకునేలా ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్

హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ, 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు -మిగతా 2 లో



## నేడు ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

### సీఎం చేతుల మిదగా

నేడు పట్టాల పంపిణీ

హైదరాబాద్,

ఎల్బీ స్టేడియంలో బుధవారం డీఎస్సీ కొలువుల పండగ జరగనుంది. డిఎస్సీ అర్హ పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియాక పత్రాలు అందచేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకి డీఎస్సీ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఈ కారణంగా.. ఎల్బీ స్టేడియం వైపుగా వచ్చే వారికి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. -మిగతా 2 లో

## ఈ ఫలితాలు బీజేపీ కి ప్రత్యేకం

- హర్యానా ప్రజలు, కార్యకర్తల కృషి అమోఘం
- ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం
- కాశ్మీర్ ప్రజలకు కూడా కృతజ్ఞతలు
- కాంగ్రెస్ రాజకీయాలపై మోడీ ఘాటు విమర్శలు



న్యూఢిల్లీ,

హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ కి స్పష్టమైన మెజారిటీ ఇచ్చినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఆ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని మరోసారి భరోసా ఇచ్చారు. మంగళవారం వెలువడిన హర్యానా ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 48 సీట్లు కైవసం చేసుకుని మెజారిటీకి అవసరమైన -మిగతా 2 లో



## నాంపల్లి కోర్టులో నాగార్జున వాగ్మూలం

- మంత్రి సురేఖపై చర్య తీసుకోవాలని వినతి

హైదరాబాద్, తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టుకు తెలిపారు. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. -మిగతా 2 లో



## విజయవాడ హైవేపై రద్దీ తొలగిస్తాం

- పాత రహదారి పునరుద్ధరణకు కృషి
- బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ హామీ

హైదరాబాద్,

విజయవాడ జాతీయ రహదారిపైన ఉన్న ట్రాఫిక్‌ను అదిగమించేందుకు పోచంపల్లి- మన్సూరాబాద్ వరకు ఉన్న పాత రోడ్డు తెరిపించే బాధ్యత నాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆయన మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి క్రీడా అధికారులు శ్రీ సాయినగర్‌కాలనీ వద్ద మూసివేసిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో

## త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ



- యధావిధిగా ప్రమోషన్లు కల్పిస్తున్నాం
- లైన్‌మెన్లు సరిగా పనిచేసి మన్నన పొందాలి
- విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్
- ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటి సిఎం భట్టి సమీక్ష

ఖమ్మం,

విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు -మిగతా 2 లో



## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

- ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు అన్యాయం
- జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఆందోళన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్యగోచరంగా మార్చింది అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను హరీశ్‌రావుకు -మిగతా 2 లో

# కాశ్మీర్‌లో కాంగ్రెస్ హవా

(మొదటి తరువాయి)

నేషనల్ కాన్ఫరెన్స్ 42 సీట్లు కైవసం చేసుకోగా, భాగస్వామ్య కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు, మరో భాగస్వామ్య పార్టీ సీపీఎం ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 48 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కూటమి దక్కించుకుంది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఈ ఎన్నికల్లో తిరిగి పూర్తి స్థాయిలో తమ సత్తాను చాటుకుంది. ఎన్‌సీ పార్టీ సొంతంగా 42 సీట్లు గెలుచుకోవడం, ఒమర్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమమైంది. 2009 నుంచి 2015 వరకూ ఆయన గతంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో బుద్గాం, గందర్‌బల్ నియోజకవర్గాల నుంచి ఒమర్ పోటీ చేయగా, రెండింట్లోనూ ఆయన విజయం సాధించారు. ఎన్‌సీ భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ అంచనాలకు అనుగుణంగా ఫలితాలను రాబట్టలేకపోయింది. కేవలం 6 నియోజకవర్గాల్లో గెలిచింది. బీజేపీ 29 సీట్లు గెలుచుకుని జమ్మూకశ్మీర్‌లో రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది. జమ్మూకశ్మీర్‌లో బీజేపి ఇన్ని సీట్లు గెలుచుకోవడం కూడా రికార్డే. 2014లో 28 సీట్లు గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడిపీకి ఈసారి గట్టి దెబ్బ పడింది. కేవలం 3 సీట్లకే పరిమితమైంది. కుప్వారా, ట్రాల్, పుల్వామాలో పీడీపీ గెలిచింది. దోడా అసెంబ్లీ నియోజకవర్గంలో 'ఆమ్ ఆద్మీ పార్టీ' గెలిచి జమ్మూకశ్మీర్‌లో ఖాతా తెరిచింది. ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా గెలుపొందారు. జమ్మూకశ్మీర్‌లో ఓట్ షేర్ పరంగా బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలిచినట్టు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ ప్రకటించింది. 25.64 ఓటింగ్ శాతాన్ని బీజేపీ దక్కించుకోగా, జేకేఎన్‌సీ 23.43 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ 11.97 ఓటింగ్ షేర్ దక్కించుకోగా, జేకేపీడీపీకి 8.87 శాతం ఓటింగ్ షేర్ వచ్చింది. బారాముల్లా, గుల్‌మార్గ్, సోనావరి, కర్నాహ్, ట్రెహ్‌గావ్, లోలబ్, సోపోర్, ఉరి, బనిహాల్, గందెర్బల్, బుద్గాం, నౌషెరా, మెంథార్, పహల్గావ్, రాంబాన్, లాల్ చౌక్, హబ్బకడల్, హజ్రత్బల్, అనంత్ నాగ్ వెస్ట్, శ్రీగుఫ్వారా-బిజ్‌బెహర తదితర సీట్లు జేకేఎన్‌సీ గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ బండిపొర, సెంట్రల్ షా÷-టలెంగ్, దూరు, అనంతనాగ్, రాజౌరి, వాగూర-క్రీరి సీట్లలో గెలుపొందింది. బీజేపీ గెలిచిన సీట్లపై రియాసి, ఉదంపూర్ ఈస్ట్, ఉదంపూర్ వెస్ట్, చెనాని, బసోహ్లి, సాంబ, జమ్మూ ఈస్ట్ , జమ్మూవెస్ట్, నగ్రోట, కిష్త్వార్, జమ్మూ నార్త్, అక్నూర్, జస్రోటా, దోడా వెస్ట్, శ్రీ మాతా వైష్ణో దేవి తదితర నియోజకవర్గాలు ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి తమకు సీట్లు వచ్చినట్టు ఫలితాల అనంతరం ఒమర్ అబ్దుల్లా ప్రకటించుకోగా, ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఎన్‌సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు తమ కూటమి నిరంతర పోరాటం సాగిస్తుందని చెప్పారు.

# ఈ ఫలితాలు బీజేపీకి ప్రత్యేకం

(మొదటి తరువాయి)

46 సీట్లను సునాయాసంగా దాటింది. దీంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు వెల్లవెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో హర్యానా ప్రజలకు సామాజిక మాధ్యమంలో వరుస పోస్టుల్లో మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వడం ద్వారా హర్యానా ప్రజలు మరోసారి తమ సత్తాను చాటుకున్నందుకు కృతజ్ఞతలు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకంజ వేసే ప్రసక్తి లేదని భరోసా ఇస్తున్నాను అని మోదీ ట్వీట్ చేశారు. మరో ట్వీట్‌లో ఇంతటి ఘన విజయానికి అంకితభావంతో అవిశ్రాంతంగా కృషి చేసిన పార్టీ కార్యకర్తలందరికి ఆయన అభినందలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి ఎజెండాను కార్యకర్తలు ఇంటింటికి తీసుకువెళ్లడం కూడా పార్టీ విజయానికి ఒక కారణమని ప్రశంసించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాల సరళిని హరియాణా ఎన్నికలు తారుమారు చేశాయి. ఈ ఫలితాలు భాజపాను మరోసారి అధికార పీఠమెక్కించాయి. వరసగా మూడోసారి కాషాయ పార్టీ సాధించిన విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాలు గెలిచాయని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలను



నెరవేర్చేందుకు భాజపా ఎలాంటి అవకాశాన్ని వదిలేయదన్నారు. హరియాణాలో సుపరిపాలన విజయం సాధించింది. అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాలు గెలిచాయి. మూడోసారి కూడా భాజపాను గెలిపించిన హరియాణా ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త ఎంతో శ్రమించారు. దీని ఫలితంగానే కాషాయ పార్టీ మరోసారి నెగ్గింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు భాజపా ఎలాంటి అవకాశాన్ని వదిలి పెట్టదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఫలితాలపై స్పందించిన ప్రధాని.. ఎన్సీకి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సభలో మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ తీరును ఏకి పారేశారు. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఈ ఎన్నికలు ఎంతో ప్రత్యేకమైనవి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తున్నాయి. ఇక్కడి ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్సీకి నా అభినందనలు. కేంద్రపాలిత ప్రాంతంలో భాజపా పని తీరు పట్ల గర్వపడుతున్నా. జమ్మూకశ్మీర్ సంక్షేమం కోసం కృషి చేస్తాం' అని ప్రధాని హామీ ఇచ్చారు.కాగా.. జమ్మూకశ్మీర్‌లో అధికార పీఠం నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమికి సొంతమైంది. ఎన్సీ ఇప్పటివరకు 42 స్థానాలను గెలుచుకోగా.. కాంగ్రెస్ 6 సీట్లను సొంతం చేసుకొంది. 29 చోట్ల భాజపా గెలుపొందింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో భాజపా పని తీరుపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తల కృషిని కొనియాడారు.

# త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భరీ

(మొదటి తరువాయి)

ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూదన్నార అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ది కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్దాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

(మొదటి తరువాయి)

తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజేస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం మూలంగా.. టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వడం లేదు. దీని వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 19 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విడుదల చేయడం జరిగింది. ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా రెండు వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్య పట్ల తమకున్న ప్రాధాన్యాన్ని చాటి చెబుతుందని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామని అసోసియేషన్ సభ్యులు వివరించారు. సిబ్బంది నుండి తమపై విపరీతమైన ఒత్తిడి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవనాల అ÷-దదెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు వడ్డీలు కట్టలేక, కొత్త అప్పులు దొరక్క కళాశాలల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వాన్ని నిలదీస్తాం..ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్

(మొదటి తరువాయి)

90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 సీట్ల విజయ ఢంకా మోగించి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 46 సీట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. తద్వారా మరోసారి హర్యానా గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడనుంది. కాగా, ఎన్నికల కౌంటింగ్ మొదట్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా బీజేపీ వెనుకంజలో ఉండగా.. కాంగ్రెస్ భారీ అధిక్యం సాధించింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాల మేరకు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో విజయం సాధించడం ఖాయమని అంతా ఫిక్స్ అయారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద హస్తం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, సీట్లు పంపుకుంటూ ఏకంగా సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో సేపు నిలువలేదు. మూడు, నాలుగు రౌండ్ల కౌంటింగ్ నుండి బీజేపీ తన సత్తా చాటింది. వరుస రౌండ్లలో అధిక్యం సాధిస్తూ జెడ్ దూసుకొచ్చింది. అప్పటి వరకు మొదటి స్థానంలో కొనసాగిన కాంగ్రెస్ బీజేపీ దెబ్బకు రెండో స్థానానికి పరిమితం అయ్యింది. అక్కడ నుండి ఇక కాంగ్రెస్ పార్టీ బీజేపీని బీట్ చేయలేక సెకండ్ ప్లేస్?లోనే నిలిచిపోయింది.

## నేడు ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

(మొదటి తరువాయి)

ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే ట్రాఫిక్‌ని ఏఆర్ వద్ద డైవర్ట్ చేసి నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్ళించనున్నారు. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ని పెట్రోల్ బంక్, బీజేఆర్ విగ్రహం వద్ద , అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్డు వైపు డైవర్ట్ చేయనున్నారు. రవీంద్ర భారతి నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏఆర్ వద్ద మళ్లించనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వెల్లడించింది. ఎల్బీ స్టేడియం వైపు వెళ్లే నగరవాసులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 12న దసరా పండుగ కావడంతో హైదరాబాద్ నుంచి సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ కూడా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.

## నాంపల్లి కోర్టులో నాగార్జున వాగ్మూలం

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం తమ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా నాగార్జునకు తెలిపింది. దీంతో ఆయన తన సతీమణి అమల, కుమారుడు నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఎందుకు పిటిషన్ దాఖలు చేశారని నాగార్జునను న్యాయస్థానం ప్రశ్నించింది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, అన్ని టెలివిజన్ ఛానళ్లు, పత్రికల్లో ఆ వ్యాఖ్యలు వచ్చాయని తెలిపారు. అసత్య ఆరోపణలు చేసిన ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. నాగార్జున ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2017లో నా కుమారుడు నాగచైతన్య, సమంత... వివాహ బంధం ద్వారా ఒక్కటయ్యారు. వ్యక్తిగత కారణాలతో 2021లో విడిపోయి ఇద్దరూ గౌరవప్రదంగా జీవిస్తున్నారు. దశాబ్దాలుగా పేరు ప్రఖ్యాతులను కాపాడుకుంటూ వస్తున్న మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

## 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

(మొదటి తరువాయి)

తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్బంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విధ్యుత్ దీపాలతో అలంకరించినట్టు తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## విజయవాడ హైవేపై రద్దీ తొలగిస్తాం

(మొదటి తరువాయి)

కార్పొరేటర్ గతంలో ఉన్న పాత రోడ్డు మ్యాపును ఈటలకు చూపించారు.రోడ్డును మూసి వేయడం వల్ల కలుగుతున్న ఇబ్బందులను, ట్రాఫిక్ సమస్యలను ఎంపీకి వివరించారు. దాదాపు వంద సంవత్సరాలుగా ఉన్న రోడ్డును కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రిడా) ఏర్పాటుతో అధికారులు రోడ్డుకు అడ్డంగా గోడను కట్టి మూసివేశారని తెలిపారు. ప్రజలకు కలుగుతున్న అసౌకర్యంపై దాదాపు 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని నర్సింహారెడ్డి ఎంపీకి వివరించారు. అయినా అధికారులు స్పందించడం లేదని అన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. నగరానికి దూరాన్ని తగ్గించేదిగా ఉన్న మన్సూరాబాద్- పోచంపల్లి రోడ్డును కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తెరిపించడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నా రు. ఈ రోడ్డును తెరిపించడం వల్ల విజయవాడ జాతీయ రహదారిపైన ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. ఫోన్‌లో ఫారెస్టు అధికారులతో మాట్లాడారు. పాత రోడ్డును వదిలి రోడ్డుకు ఇరువైపుల గోడ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్‌రెడ్డితో పాటు పలువురు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# మూసీ ప్రాంత ప్రజల సమస్యలు తీరెదెప్పుడు ?

**-సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
మూసీ పరిహాక ప్రాంతం జల కాలుష్యంతో ప్రజల, పశుపక్ష్యాదుల మనగడకే ప్రమాదం ఏర్పడి వారి జీవనం, జీవితం, ఆరోగ్యం పాడవుతుంటే మూసీ కాలుష్యాన్ని నివారించి ప్రజలకు అన్ని రకాలుగా రక్షణ కల్పించవలసిన బాధ్యత పాలకులకు లేదా లేక అన్నీ తెలిసిన పట్టదా అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం రాత్రి ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని పల్లేర్ల గ్రామంలో సీపీఎం 14వ శాఖ మహాసభ నాయిని రాం రెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా మల్లేశం పాల్గొని మాట్లాడుతూ నూటికి నూరు శాతం మూసీ ప్రాంతమైన ఆత్మకూరు(ఎం) మండలం ఒకపక్క మూసీ కాలుష్యంతో మరోపక్క పరిశ్రమల వాయు కాలుష్యంతో నీరు, భూమి, గాలి కాలుష్యంగా మారి ఆ నీటి వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు మరియు చర్మవ్యాధులు కిడ్నీ వ్యాధులు గర్భిణీలకు గర్భస్రావం వంటివి వాటికి ప్రజలు పెద్ద ఎత్తున గురవుతున్నారని అన్నారు. మూసీ జలాలతో పండిన పంటలు మొత్తం విషతుల్యముగా ఏర్పడుతున్నాయని శాస్త్రజ్ఞులు చెబుతున్నారని అన్నారు. మూసీ నీటిలో పెరిగిన చాపలు తింటే అనేక జబ్బులు వస్తాయని డాక్టర్స్ కూడా చెప్పున్నారని అన్నారు. అన్ని రకాల సమస్యలు మూసీ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మూసీ జల కాలుష్యాన్ని నివారించి ప్రత్యమ్నయంగా గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మూసీని హైదరాబాదు ప్రాంతంలో సుందరీ కరణ చేస్తే జల కాలుష్యం నివారణ కాదని మూసీ ప్రాంతంలో ఉన్న పరిశ్రమల నుండి వెలుబడుతున్న కాలుష్యాన్ని, రసాయనాలను మూసిలో కలవకుండా నివారించాలని డిమాండ్ చేశారు. మూసీ నీటి శుద్ధి కోసం అన్ని ప్రాంతాలలో యంత్రాలను ఏర్పాటు చేయాలని, మూసీ ప్రాంత గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించి వారికి వస్తున్న జబ్బులను గుర్తించి వాటి నివారణ కోసం వారికి మందులు ఫ్రీగా అందించాలని ప్రభుత్వానికి సూచించారు. రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో మూసీ జల కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ గోదావరి జలాల కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని ఆ ఉద్యమాలలో మూసీ ప్రాంత ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ మహాసభలో పల్లెర్ల ఎక్స్ రోడ్ నుంచి ఆత్మకూరు(ఎం)వరకు డబుల్ రోడ్ నిర్మించాలి, గ్రామంలో డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం,మాజీ సర్పంచ్ వంటిపెంటి గోపాల్ రెడ్డి, నాయిని కృష్ణ రెడ్డి,నాయిని యాదిరెడ్డి,కొమ్ము ఎల్లయ్య,లోడి గోపాల్ ,జమ్ముల శ్రీనివాస్ రెడ్డి , కనుకుంట్ల నర్సయ్య, సంగపాక స్వామి,టి యాదయ్య, పుల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎన్.ఎమ్.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కట్టగుమ్మల సిద్ధారెడ్డి, పిల్లిట్ల యాదగిరి లకు ఆర్థిక సహాయం అందచేత



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బయ్యా జ్ఞానేందర్ సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న సాయిగూడెం గ్రామస్తులు అయిన కట్టగుమ్మల సిద్ధా రెడ్డికి మరియు పిల్లిట్ల యాదగిరికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు టౌన్ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమాసా రమేష్, ఉప అధ్యక్షులు గ్యార సురేష్, సెక్రటరీ గజ్జల శేఖర్, ప్రధాన కార్యదర్శి బొడ్డు మల్లేష్, జాయింట్ సెక్రటరీ మాకబోల్ ఎల్లయ్య, సురేష్, శ్రీశైలం, నర్సయ్యా, సతయ్య, శ్రీను, వెంకటేష్, ఉపేందర్, మల్లేష్, సంపత్, వెంకటేష్, జావీద్, రాజు, మల్లేష్, నాగరాజు, రాము, శివ, రమేష్, ప్రవీణ్ ,కరుణాకర్, చంటి, వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

## పీఆర్టీయూ తెలంగాణ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

**-రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా కొత్త మహదేవరెడ్డి ఏకగ్రీవం**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
పీఆర్టీయూ తెలంగాణ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా కొత్త మహాదేవ రెడ్డి, కూరకంటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎండీ మాక్సూద్ అలీ, చిన్నం స్వామి, ఉప్పాల సురేందర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు, యాస పద్మా రెడ్డి , మల్లం నర్సయ్య, కందడి దశరథ రెడ్డి, జానయ్య,మండల బాద్యులు మజ్జిగ లక్ష్మణ్, జెట్ట రవీందర్, తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 280 బూతులలో ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా స్పోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి,భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ బతుకమ్మ రోడ్డుకు మరమ్మత్తులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల అనుసారంగా డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య మరియు 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ స్పందించి ఎన్టీఆర్ నగర్ బతుకమ్మ రోడ్డుకు జెసిబి ద్వారా రోడ్డు మరమత్తులు ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తులు చేపించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ వేడుకలు తోటి ఆడపడుచులకు సంతోషంగా లేదని వాపోయారు కాంగ్రెస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండగ సందర్భంగా ఆడపడుచులకు ప్రత్యేకంగా గుర్తింపునిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ కొత్తపెల్లి యాదగిరి,పల్లెపాటి రమేష్,యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్ పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని ఇంద్ర సింగ్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, భగత్ సింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనాథ్ రావు, బుచ్చిరెడ్డి, వరదరాజు, ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, నారాయణరెడ్డి, ఇంద్రసింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు భూషణం గౌడ్, అప్పారావు, రాజశేఖర్, భాస్కర్, శ్రీనివాసులు, సత్తయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**తరంగాలు/తొర్రూర్..**
ఈ రోజు తొర్రూరు లో స్థానిక అంగడి సెంటర్ వద్ద బీజేపీ మెగా మెంబర్ షిప్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది అని తెలిపారు.ప్రపంచ అగ్ర ధేశాలకు ధీటుగా ఆర్థిక వ్యవస్థ ను పటిష్టం చేసి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు అని వికసిత భారత్ లక్ష్యం గా మోడీ నిరంతరం కృషి చేస్తున్నారు, బీజేపీ చేపట్టిన సభ్యత్వ నమోదు కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అనేక ఉచిత పథకాలను, అమలు చేయలేని హామీలను ప్రజలు నమ్మడం లేదని ఈరోజు ప్రకటించిన ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనం అని, హర్యానా లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా,ఉచితానుచిత పథకాలు,ఎన్ని గ్యారెంటీలు ప్రకటించినా ప్రజలు బీజేపీ కి పట్టం కట్టి మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు అని తెలిపారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్టు రాంబాబు,నూకల నవీన్, శీలం శ్రీనాథ్ , పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ,కక్కెర్ల సురేష్, నరసింహ చారి, భాస్కరా చారి, తదితరులు పాల్గొన్నారు .

## దుర్గాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీదుర్గా భవానీ అమ్మవారి మండపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేసిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు దుర్గా భవానీ భక్తులు.

## తొలి ప్రయత్నంలోనే 2 ప్రభుత్వ ఉద్యోగాలు

**-కష్టపడితే సాధించలేనిది ఏది లేదని నిరూపించిన షాహెదా**



**తరంగాలు/కురవి :**
కురవి మండలం తిర్మలాపురం గ్రామానికి చెందిన ఎండి. హనీఫ్(ఆర్. ఎమ్. పి)-శమా దంపతుల చిన్న కుమార్తె ఎండి షాహెదా బేగం కేవలం 8 నెలల వ్యవధి లోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, కష్టపడి ఇష్టంగా ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చని షాహెదా నిరూపించింది.మహబూబాబాద్ లోని ట్రైబల్ గురుకులం లో టీజీటీ హిందీగా విధులు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం విడుదలైన డిఎస్సి లో ఎస్ఎ హిందీ లో జిల్లా రెండవ ర్యాంకు సాధించారు. సోదరుని(నజీమ్ పాషా) ప్రోత్సాహంతో భర్త(అక్బర్ పాషా) సహకారంతోనే విజయం సాధ్యమైందని షాహెదా తెలిపారు.8 నెలల్లోనే 2 ఉద్యోగాలు సాధించినందుకు కురవి మండలవాసులు, గ్రామస్థులు,స్నేహితులు, బంధువులు,గురువులు షాహెదా ను అభినందించారు.

# ధాన్యం కొనుగోలు చేయకుండా దళారుల కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో పలు గ్రామాలు పర్యటించిన బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి.వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ వరి కోతలు కోసిన రైతులు ఆరు నెలలు అష్ట కష్టపడి వరి చేనులు నీరు లేక ఎండగా ఉన్న కాస్త ధాన్యం చేతికి వస్తే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2300 కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా దళారుల కొమ్ముకాస్తూ ఆత్మకూరు(ఎం)మండలంలో గ్రామానికి ఒకటి రెండు చొప్పున వే బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా దళారులు రైతన్నలు మోసం చేసుకుంటూ 1800 రూపాయల నుండి 1600 రూపాయలకు క్వింటాలు చొప్పున ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. రైతన్నలు అన్నమో రామచంద్ర అంటున్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే సాగునీరు అందించిన గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈ మండలానికి బునాదిగాని కాలువ గత 10 ఏళ్ల క్రితం తీసినారు నేటికీ నీరు రావడం లేదు.బునాదిగాని కాలువ ద్వారా నీరు అందించి ఈ ప్రాంత రైతుల సమస్యల తీర్చి అప్పుడు గొప్పలు చెప్పుకోండి. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేస్తలేరో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి. మార్కెట్ కమిటీలు వేసుకోవడంలో ఉన్న శ్రద్ధ రైతుల మీద ప్రేమలేదు శ్రద్ధలేదు మీ ఎన్నికల గ్యారెంటీలో భాగంగా రైతు బంధు పదిహేను వేల రూపాయలు కౌలు రైతులకు రైతుబంధు రైతు కూలీలకు రైతుబంధు ఇస్తా అన్న హామీని ఎందుకు నెరవేరుస్తలేరు రైతులకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా స్పోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బుగ్గ దేవేందర్, జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ బైరపాక స్వామి, భూత్ అధ్యక్షుడు వెంకటయ్య, మండల సోషల్ మీడియా మెంబర్ బండారు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సాయిహిల్స్ లో అన్నప్రసాద కార్యక్రమం





**కుత్బుల్లాపూర్ తరంగాలు** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజులరామారం డివిజన్ పరిధిలో ని మహాదేవపూర్ లోని శ్రీ సాయి హిల్స్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతేక పూజలు నిర్వహించారు.. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏ వెంకటేష్,జి సంతోష్,వి మురళి,బి రాజు,పి మురళి కృష్ణ,వి వీరన్, కె నిరంజన్, గరదాసు అనిల్ కుమార్, కిరణ్ కుమార్, మొగిలి,శివ, తదితరులు పాల్గొన్నారు.

## గౌరయిపల్లి చెరువులో చేపపిల్లలను వదిలిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంత్ కె జెండగే గౌరయిపల్లి చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ, ప్రజాప్రతినిధులు, అధికారులు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సొంత నిధులతో చెక్ డ్యామ్ నిర్మించి కాలువ మరమ్మతులు చేయించి గౌరయిపల్లితో పాటు పలు గ్రామాల చెరువులను సస్యశ్యామలం చేసిన తర్వాత ముదిరాజ్ సోదరుల కోసం చెరువులో చేప పిల్లలు విడుదల చేయడం జరిగిందన్నారు.

## సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపన కు పూర్తి ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఈనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాల శంఖుస్థాపన కు యుద్దప్రాతిపదన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.అక్కడి పరిసర ప్రాంతంలో కలెక్టర్ తిరిగి,సభా వేదిక,శంకుస్థాపన ప్రదేశం,కావాలసిన వసతులు,రోడ్డు మార్గం,భూమి చదును పనుల ఏర్పాట్లపై అధికారులకు సూచనలతో అదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,శంకుస్థాపనకు ముందే రెవెన్యూ అధికారులు భూమ పూర్తి సర్వే చేపట్టి సరిహద్దు చుట్టు కంచె ఏర్పాటు చేయాలన్నారు.అధికారులు సమన్వయంతో భాధ్యతలు పంచుకోవాలని సూచించారు.ఈ నెల 11న డిప్యూటీ సీఎం చేతుల మీదుగ జరిగే శంఖుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు.చుట్టుప్రక్కల గ్రామాల నుండి పాఠశాలల విద్యార్థుల సమీకరణ చేయాలని,విద్యార్థులు యూనిఫామ్ లో హాజరయ్యేలా చూడాలని అన్నారు.చుట్టుప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి వివరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారుచేసి ప్రదర్శించాలన్నారు.సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి సదుపాయాలు, ఉపాధ్యాయులు,మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత,జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, బోనకల్ మండల తహసీల్దార్ పూర్ణచందర్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ మండలానికి గోదావరి జలాలను తరలించాలి

**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలిసిన మోటకొండూర్ కాంగ్రెస్ నాయకులు**

**-మోట కొండూరు రైతుల దాహార్తిని తీర్చబోతున్న బీర్ల ఐలయ్య**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** గత కొద్ది రోజులుగా జలయజ్ఞం పేరుతో గోదావరి జలాలను ఆలేరు నియోజకవర్గంలోని గంధ మల్ల చెరువు ద్వారా గొలుసు కట్టు చెరువులకు నీరు అందిస్తూ యాదగిరిగుట్ట మండలం ఆలేరు మండలం తపాస్ పల్లి నుండి రాజపేట మండలం నవాబ్ పేట రిజర్వాయర్ నుండి గుండాల మండలం రైతులందరికీ గోదావరి జలాలతో కాళ్లు కడుగుతున్నటువంటి బీర్ల ఐలన్న మా యొక్క మోటకొండూరు మండల పరిస్థితి ఏంది అన్నా మా మోటకొండూరు చెరువు ఈ సంవత్సరము నిండలేదు. మా రైతుల ముఖంలో ఆనందం లేకుండా పోయింది. మోటకొండూరు చెరువును గోదావరి జలాలతో నింపాలని రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని మన పేద ప్రజల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలన్నని సోమవారం రోజు కోరడం జరిగింది. వెంటనే స్పందించి ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల రోజులలో మూటకొండూరు మండలానికి గోదావరి జలాలను తప్పకుండా తీసుకువస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగ0 గౌడ్, మాజీ నీటి సంఘం చైర్మన్ కొల్లూరి యాదగిరి , జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్ , తెలంగాణ ఉద్యమకారుడు కంకల ఎలేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, కాంగ్రెస్ నాయకులు దడిగే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల మనోభావాలు దెబ్బ తినేలా యతీ నర్సింహానంద్ వాక్యలు

**-హజ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ ఖుస్రో పాషా**

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కు ఫిర్యాదు**






**తరంగలు/ వరంగల్ ప్రతినిధి :** మహమ్మద్ ప్రవక్త మీద వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన యతి నర్సింహానంద్ సరస్వతి పై కేసు చేయాలని, నగరం నలుమూలల నుండి పెద్ద ఎత్తున ముస్లింలు హనుమకొండ సీపీ ఆఫీస్ లో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ లో జరిగిన ఒక సభలో యతి నరసింహ నంద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి దేశ ముస్లింల మనో భావాలను దెబ్బతీసినట్లు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా కంప్లైంట్ తీసుకొని ఎఫ్ఐఆర్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్బుబక్కర్,ఇస్మాయిల్ శంశీ, అజీజ్ బేగ్,అబ్దుల్ ఖర్, ముదస్సార్,అనీసిద్ధిక్, అజర్,ఖాలీద్ సయీద్,ఖాసీం ఖాన్ బియ్యబాని మూన్వర్,మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో విధులను అడ్డుకున్న వారిపై కేసులు నమోదు

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సార్ నగర్ లో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాటు కోసం ప్రభుత్వ భూమి ఉందని అట్టి భూమి స్థల పరిశీలన కు వరంగల్ మండల తాహసిల్దార్ మమ్మద్ ఇక్బాల్ వారి సిబ్బందితో స్థల పరిశీలనకు వెళ్లగా ఎస్సార్ నగర్ కి చెందిన కేతిరి రాజశేఖర్ మరియు కేతిరి లావణ్య అక్కడి ప్రజలను మహిళలను రెచ్చగొట్టి అధికారులు ఇండ్లు కూల్చి వేస్తున్నారని తప్పుడు సమాచారం ఇచ్చి వారందరిని తీసుకుని వచ్చి ప్రభుత్వ అధికారులను అడ్డుకొని వారిపై దాడికి ప్రయత్నించినారని వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ ఫిర్యాదు చేయగా పై వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా సరే ప్రభుత్వ






అధికారుల విధులకు ఆటంకం కలిగించినట్టయితే వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని ఏనుమాముల ఇన్స్పెక్టర్ ఏ రాఘవేందర్ తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI : TELTEL / 2022 / 83463

# గీతా కార్మికుల ప్రాణాలకు కాటమయ్య రక్షా

**-కుల వృత్తులను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**
**-వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య..**



**తరంగాలు /పరకాల:** అత్యంత ప్రమాదకర వృత్తిలో ఉన్న కల్లు గీతా కార్మికుల ప్రాణాలను రక్షించేందుకు కాటమయ్య రక్షా కవచాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్నట్లు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాటమయ్య రక్షా కిట్స్ పంపిణీ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ పరిధిలోని 85మంది శిక్షణ పొందిన కల్లు గీతా కార్మికులకు కాటమయ్య రక్షా కిట్స్ ను పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను బలోపేతానికి కృషి చేయడంతో పాటు వారి సంక్షేమానికి, భద్రతకు భరోసా ఇస్తుందని అన్నారు.అత్యంత ప్రమాదకర వృత్తి కల్లు గీతా వృత్తి అని,ప్రాణాలను ఫణంగా పెట్టి కల్లు తీయడం గొప్ప విషయమని అన్నారు.ఎన్నో ఔషదగుణాలు ఉన్న కల్లు ఆరోగ్యానికి మేలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ రక్షా కవచాలను ప్రతీ కల్లు గీతా కార్మికుడు కచ్చితంగా ఉపయోగించాలని సూచించారు.గీతా కార్మికుల భద్రత కోసం దేశ అత్యున్నత పరిశోధన కేంద్రంలో పరీక్షించిన తరువాతే ఈ రక్షా కిట్స్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు.కల్లు గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ,బిసి వెల్ఫేర్ డిడి రాం రెడ్డి,పరకాల మున్సిపల్ చైర్మన్ అనిత రామకృష్ణ, ఎక్సైజ్ సూపరండెంట్ మురళీధర్,గౌడ సంఘం అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,కల్లు గీతా సంఘం అధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కల్లు గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు గ్రామాల్లో అన్ని ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం

**-పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి**




**తరంగాలు/ పరకాల** బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై మంగళవారం అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవో, ఎంపీవో లతో పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంల నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు గ్రామాల్లో ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు లేనందున మీరే పూర్తి బాధ్యతలు తీసుకొని గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడుకునే స్థలంలో పారిశుధ్యం, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, గ్రామాల్లో కూడా వీధులన్నీ క్లీన్ చేసి వీధి దీపాలు కూడా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలకు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడిఓ, ఎంపీఓ లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టలు వితరణ




**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** మండల కేంద్రంలోని తమ్మడ పల్లి (ఐ) గ్రామంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను అందజేసిన గ్రామ మాజీ సర్పంచ్ అనిత సుధాకర్ బాబు.

## కాత్యాయని దేవిగా శ్రీ భ్రమరాంబిక అమ్మవారు



**తరంగాలు ప్రతినిధి/ ఐనవోలు:** ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు ఆరవరోజు కాత్యాయని అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. నవశక్త్యార్చన,దుర్గాసూక్త పారాయణము,శ్రీ లలిత ఖడ్గమాల అష్టోత్తర శతనామార్చన,త్రిశతి,శ్రీ చక్ర అర్చన,మహానైవెద్యము, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ,విక్రాంత్,వినాయక జోషి,అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ, పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం మధు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్స్ ముందు బ్రిడ్జిని తొలగిస్తానని ఎమ్మెల్యే బీర్ల ఇచ్చిన హామీని అమలు చేయాలని బిజెపి ధర్నా

**-ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు అయినా హామీ అమలు కాలేదు**






**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సింహం ద్వారా నుండి పాత గుట్ట రోడ్డు వరకు బ్రిడ్జిని నిర్మించారు. అయితే ఈ యొక్క బ్రిడ్జిని తొలగిస్తానని గత అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పట్టణ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు అయినా కూడా ఇంతవరకు బ్రిడ్జిని తొలగించడం లేదు. దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవాలయ అభివృద్ధి కోసం ఒకవైపు ఆస్తులను భూములను కోల్పోయి పట్టణ ప్రజలు బాధపడుతుంటే ఈ బ్రిడ్జి వల్ల వ్యాపారాలు జరగక జన సంచారం లేక తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. మీరు డ్రోన్లను పెట్టి వీడియోలు తీసి సొంత ప్రచారం చేసుకోవడం కాదు. పట్టణంలో గల్లి గల్లిలో డ్రోన్లు తిప్పండి. కార్లు తిరిగే పరిస్థితి వీధుల్లో కనిపించడం లేదు. మొత్తం గుంతల మయంగా భారీ రంధ్రాలతో పట్టణ రోడ్లు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఆ యొక్క బ్రిడ్జిని తొలగించి పట్టణంలో ఉన్నటువంటి రోడ్లను పునరుద్ధరించి ప్రజల సౌకర్యం కోసం కొత్త రోడ్లు నిర్మించాలని ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ డిమాండ్ చేశారు.

## పారిశుద్ధ్య మహిళ కార్మికులకు చీరల పంపిణీ

**-పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిటి పాముల రవీంద్ర**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గ్రామా పంచాయతీ మహిళ పారిశుధ్య కార్మికులకు మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐటిపాముల రవీంద్ర రమ్యశ్రీ దంపతులు తన నివాసంలో దసరా పండుగ కానుకగా 27 వేల రూపాయల విలువగల చీరలు పంపిణీ చేశారు.అలాగే చీరలతో పాటు పదివేల రూపాయలు నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసర పండుగ సందర్భంగా మహిళ పారిశుధ్య కార్మికులకు ప్రతి సంవత్సరం చీరలందజేస్తూనట్టు రవీందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేర్చిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలి

**-సిపిఎం డిమాండ్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని కేర్చీపల్లి గ్రామానికి గత మూడు నెలలుగా గతంలో వస్తున్న బస్సును యధావిధిగా పునరుద్ధరణ చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కేర్చీపల్లి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేక సంవత్సరాల పాటు గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చేదని ఈ మధ్యన మూడు నెలల నుండి బస్సు రావడం లేదని బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ఆర్టీసీ అధికారులు వెంటనే గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి దయ్యాల మల్లేశం సహాయ కార్యదర్శి కందుడి శ్రీనివాస్ రెడ్డి నాయకులు కందగట్ల సాయిరెడ్డి లోడే మల్లేశం దయ్యాల సత్యరాములు గంధం అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు




**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు వారి నివాసంలో ఘనంగా జరిగాయి.జన్మదిన శుభాకాంక్షలు తెలుపడానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నాయకులు,పలు కులసంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళలు, అభిమానులు, కార్య కర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలను స్పోర్టివ్ గా తీసుకోవాలి

**-ఆటలలో గెలుపు, ఓటములు సహజం లింగంగౌడ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంటు ఈ రోజు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఆటల పోటీలలో పాల్గొనే క్రీడాకారులను పరిచయం చేసుకున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ క్రీడలు శరీర దారుధ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్న కుమార్,భీమేశు, అశోక్ చారి,నాగరాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# నా భద్రత కంటే క్షతగాత్రుని ప్రాణాలు ముఖ్యం

-మరోమారు మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి
-కరుణగిరిలో రోడ్డు ప్రమాదం
-కాన్వాయ్ ఆపి క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించిన మంత్రి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం కరుణగిరి రోడ్డులో మంగళవారం యాక్సిడెంట్ జరిగింది. అటువైపుగా వెళుతున్న మంత్రి పొంగులేటి కాన్వాయ్ ఆపి బాబు ఏమైంది... దెబ్బలు బాగా తగిలినట్టు ఉన్నాయి... ఏం కాదులే నేనున్నా(రోదిస్తున్న క్షతగాత్రునితో)ముందు అతన్ని కారు ఎక్కించండి. పోలీసు సిబ్బందిని పిలిచి త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లండి. ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఆ కారుకు పోలీస్ ఎస్కార్ట్ ను పంపండని మంత్రి పొంగులేటి అన్నారు. ఇది గమనించిన స్థానికులు మానవత్వానికి మారుపేరు పొంగులేటి శీనన్న అంటూ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్లితే.. తిరుమలాయపాలెం మండల పర్యటనను ముగించుకుని మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఖమ్మంలోని తన క్యాంపు ఆఫీసుకు మంత్రి పొంగులేటి వస్తున్న సమయంలో కరుణగిరి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దీనిని గమనించిన మంత్రి తన కాన్వాయ్ ను ఆపి క్షతగాత్రుని దగ్గరకు వెళ్లి రామర్శించారు. వెంటనే రక్తపుమరకలతో ఉన్న అతనిని కిమ్స్ ఆసుపత్రికి తరలించామని ట్రాఫిక్ సీఐ సాంబశివరావును ఆదేశించడమే కాకుండా తన కోసం వచ్చిన ఎస్కార్ట్ వాహనాన్ని ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా బాధితుని వెంట పంపమని సూచించారు. వెంటనే సీఐ తన సిబ్బంది ద్వారా బాధితున్ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన మంత్రి పొంగులేటి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో కూసుమంచి :**
ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతానికి చెందిన చిట్యాల లక్ష్మి అనే యువతికి ఆదిలాబాద్ జిల్లాలోని రిమ్స్ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటు లభించింది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థినిని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో అభినందించి సత్కరించారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన తను చదువు పై మక్కువతో బాగా చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో లక్ష్మి ఇంకా అనేక ఉన్నత శిఖరాలను అధిగమించాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కేహెచ్ఆర్ ఫౌండేషన్

-చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం ఉప్పలపహడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన లింగాల శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ఆనారోగ్యం కారణంగా మరణించాడు. వారి కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000? రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి మల్లయ్య వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, వరకంతం సుదర్శన్ రెడ్డి, ఎండి మహిబుబు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్లేడు గ్రామంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి రిజిస్టర్ పోస్ట్ ద్వారా లేఖ.



**తరంగాలు/ఖమ్మం ప్రతినిధి:**
పాలేరు నియోజకవర్గ జే.ఏ.సి సంఘాల అధ్యక్షుడు మందడి ఇజ్రాయిల్ మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి మరియు ఎడ్యుకేషన్ కమీషనర్ దేవసేనకు సుబ్లేడు గ్రామంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ...సంబంధించిన (దరఖాస్తు) లేఖను రిజిస్టర్ పోస్ట్ చెయ్యడం జరిగింది. ఈసందర్భంగా మందది ఇజ్రాయిల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండల పరిధిలో ఉన్న సుబ్లేడు గ్రామ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లి చదడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతుందన్నారు. మా ప్రాంతంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారని. ఆర్థిక వెసులుబాటు విద్యార్థులు వృత్తి విద్య కోర్సులు చదవలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని,ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఒక్క ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కూడా లేదని కావునా మా సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మా ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కు సుబ్లేడు గ్రామంలో ప్రభుత్వ భూములు, రవాణా సదుపాయాలు, నీటి వనరులు,అన్నీ కూడా అనుకూలంగా ఉన్నాయని తెలియజేశారు.

## నేడు వీర నారీమణుల బహుజన బతుకమ్మ సంబు రాలు

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయం అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలు... వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని బీ కే బజారు లో బహుజన బతుకమ్మ సంబురాలను ఈనెల తొమ్మిదవ తేదీన బుధవారం రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సమితి కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి ,జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ .నజీమా మంగళ వారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతి సంవత్సరం దసరా ముంగిట నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు ప్రత్యేకంగా తెలంగాణ మహిళల కే సొంతమని,మహిళల హక్కుల సాధనకు,సాధికారతకు తమ జీవితాన్ని అంకితం చేసిన వీరనారీమణులను స్మరిస్తూ ... బహుజన బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో నగరంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ,బహుజన బతుకమ్మ సంబరాలను మినంటేలా ... చేసేందుకు మహిళలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ఆరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి ప్రారంభం కానుందని,ప్రతి ఒక్క మహిళ ఈ కార్యక్రమానికి ఆహ్వానితురాలేనని పేర్కొన్నారు.

## కేర్చిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలి


-సిపిఎం డిమాండ్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని కేర్చిపల్లి గ్రామానికి గత మూడు నెలలుగా గతంలో వస్తున్న బస్సును యధావిధిగా పునరుద్ధరణ చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కేర్చిపల్లి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేక సంవత్సరాల పాటు గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చేదని ఈ మధ్యన మూడు నెలల నుండి బస్సు రావడం లేదని బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ఆర్టీసీ అధికారులు వెంటనే గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి దయ్యాల మల్లేశం సహాయ కార్యదర్శి కందుడి శ్రీనివాస్ రెడ్డి నాయకులు కందగట్ల సాయిరెడ్డి లోడే మల్లేశం దయ్యాల సత్యరాములు గంధం అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత రుద్ర హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం





**తరంగాలు ప్రతినిది/భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మంగళవారం గత 32 సంవత్సరాలుగా శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తూ దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి దుర్గా శరన్నవరాత్రోవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈదుర్గాశరన్నవరాత్రోవాలో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని దుర్గా ఆలయం వద్ద రుద్ర హెూమంలో పాల్గొని అనంతరం అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదలు స్వీకరించారు. శివాజీ యువజన సంఘం, దుర్గాశరన్నవరోత్సవాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు షిష్టి సతీష్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోనల్ ఇంచార్జ్ ఓబీ సి మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ గణాతే, గొంగళ్ళ మహేష్,జిల్లా సభ్యత ప్రముఖు రాచకొండ కృష్ణ,దోనేటి సత్యం,జిల్లా కార్యదర్శి కూరపాటి శ్రవణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాకపుల్లయ్య,మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి,మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేశం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఎలిమినేటి వెంకటేశం, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్,బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు గుండా సందీప్ తదితరలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్యత శిబిరం క్యాంపు





**తరంగాలు/పర్వతగిరి:**
మంగళవారం రోజున పర్వతగిరి మండలంలోని లయోలా హై స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్యత శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అనూష రెడ్డి హాజరైనారు. అనంతర వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా ఈ యొక్క ఉచిత సంతాన సాఫల్యత శిబిరాన్ని నిర్వహించడం జరిగింది దీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ త్రివేణి,మాధవి, శ్రీధర్, బిటీసి నరేష్ మరియు కరస్పాండెంట్ చంపక వల్లి ధనరాజ్ సదానందం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ కార్యదర్శి ఖలీల్ కుటుంబాన్ని పరామర్శించిన పిసిసి సభ్యులు నూకల రమేష్



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
చెన్నూర్ పట్టణం లోని డీసీసీ జిల్లా కార్యదర్శి ఖలీల్ నాన్న అనారోగ్యం తో చనిపోవడం తో వారి కుటుంబాన్ని పరామర్శించిన చెన్నూర్ నియోజకవర్గ పీసీసీ సభ్యులు నూకల రమేష్ వారి ఇంటికి వెళ్లి మనోధైర్యం కలిపించి, వారికి భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీకాంత్, చెన్నూర్ మండల యువజన అధ్యక్షులు జాడి రాజేందర్, శ్రవణ్, సోదరి రాజబాబు, బుడే రాజబాబు, జాడి రజిని కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ ప్రకృతిని పూజించే గొప్ప పండుగని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఏడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో కాలేకలోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో



కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు.అదే విధంగా జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అటవీ అధికారిసిద్ధార్థ్ విక్రం సింగ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా,అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది అందరూ ఇందులో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.

## జ్ఞాపికనుబహూకరణగా 131 మంది
# మిత్రులందరికీ పంపిణీ చిలువేరు సమ్మయ్య గౌడ్

**-కల్మషం లేని స్నేహం కోసం ఎల్లప్పుడు నా గుండెల్లో మీరందరూ - సమ్మయ్య గౌడ్ చిలువేరు**
**-మనందరి జ్ఞాపకాన్నిచ్చే ఫోటో ఫ్రేమ్ పంచే అవకాశం నాకిచ్చినందుకు ధన్యుడను....సమ్మిగౌడ్**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో SSC 1997-98 బ్యాచ్ స్నేహితులకు వారి బాల్య మిత్రులు చిలువేరు సమ్మయ్య గౌడ్ క్లాస్మేట్స్ అందరూ కలిసి దిగిన ఫోటో ను అధ్యక్షులు శాగంటి రాములు,ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా, కోశాధికారి గొట్టం లక్ష్మణ్ మరియు సభ్యుల సమక్షంలో 131 మంది బాల్య మిత్రులకు అందజేశారు.కాగా వీరి సంఘం 2006 లో ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ,అమ్మ ప్రేమ, స్నేహం ఈ రెండే జీవితంలో ముఖ్యం,తరాలు మారినా చెరిగిపోని అందమైన స్వప్నం స్నేహం,దూరం పెరిగినా, దేశం దాటినా మరిచిపోలేని మధుర జ్ఞాపకం స్నేహం,సారుప్య భావాలు గల వ్యక్తుల మధ్య చిగురించే కుసుమం స్నేహం, కాలాలు మారినా, కష్టాల చీకట్లో నీడ లా తోడు గా నిలిచేది స్నేహం,జీవిత చరమాంకం వరకు మనకు అమృత జల్లులు పంచె గొప్ప బంధం స్నేహం ఇలాంటి బాల్య స్నేహం మీతో గడిపిన మధుర క్షణాలు జీవిత సుకృతం మనSSC క్లాస్మెట్ లు అందరం జూన్ 23 వ తారీకున మనమందరం కలిసి మన బాల్య జ్ఞాపకాలను పంచుకున్న తీరు అమోఘం ,అనిర్వచనీయం. మన ఉపాధ్యాయులను గౌరవించుకున్న ,సత్కరించుకున్న తీరు వారి జీవితం లో తృప్తినిచ్చే మధుర క్షణం.మనమందరం కలివిడితో ఆ రోజు గడిపిన రోజు నా జీవితంలో మర్వని రోజు.ఈ రోజు ఉన్నవాడు..మరు క్షణానికి ఏమైతాడో ఏమో అలాంటి తరుణంలో మన మదరం కల్సి దిగిన ఫోటో ఒక అందమైన జ్ఞాపిక .ఆ మరవని రోజు క్షణం ఎల్లప్పుడూ మన వెంటే ఉండాలని మన జ్ఞాపకాన్ని బందించిందే ఈ ఫోటో మనందరి ఇండ్లలో ఆ జ్ఞాపిక పదిలం...ఆ




జ్ఞాపికను బహుకరణగా 131 మంది మన మిత్రులందరికీ పంచే అవకాశం నాకిచ్చినందుకు నాకు పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నాను.ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు శాగంటి రాములు, ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా,కోశాధికారి,గొట్టం లక్ష్మణ్,సభ్యులు గొట్టం సుభాష్, గొట్టం సతీష్, బుల్లోడు చందర్, పులిగిల్ల కిరణ్, కొండబోయిన అశోక్, యాకూబ్ పాషా, బాలాజీ, మేనక, కవిత, శారద, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు..

## బాబురావు సతీమణి రామతార దశదిన కర్మకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ క్వింటా బియ్యం అందజత



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** ఇనుగుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జునూరి బాబురావు సతీమణి రామతార అనారోగ్యంతో మృతి చెందగా గురువారం రోజు పదవ రోజు కావడం తో సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మెన్ చిలువేరు సమ్మిగౌడ్ క్వింటా బియ్యం పంపించడం తో ఆ బియ్యం ను పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న ,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,కూటికంటి మధు,బొబ్బిలి మహేందర్ రెడ్డి,నాగేల్లి వెంకన్న,వేముల శ్రీనివాస్ లు అందజేశారు.

## లావూరి ఝాన్సీకి నివాళులు అర్పించిన నల్లమోతు భాస్కర్ రావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** దామరచర్ల మండలం మంగళ్ దుబ్బ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న లావురి తండాకి చెందిన లావూరి ఝాన్సీ (90 సంవత్సరాలు) వృద్ధాప్యంలో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు, పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భాస్కర్ రావు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, బాల సత్యనారాయణ, రవి నాయక్, వీర, ధర్మానాయక్, నాగ, శ్రీను, సైదా, భీఖ్య, మంగ్య తదితరులు పాల్గొన్నారు.

# పరకాల డిపో కండక్టర్ సాంబయ్య నిజాయితీ..


**తరంగాలు/ పరకాల** పరకాల డిపో ఆర్టీసీ కండక్టర్ గా పనిచేస్తున్న కోడపాక సాంబయ్య అనే బస్ కండక్టర్ తన నిజాయితీని నిరూపించుకున్నాడు. పరకాల పట్టణ డిపోకు చెందిన బస్సు కండక్టర్ తన బస్సులో నాగరం గ్రామానికి చెందిన బిల్లా రాజేశ్వరి మొగుళ్ళపల్లి జమ్మికుంట బస్సు పరకాలలో ఎక్కి నాగారం గ్రామంలో తన పిల్లలతో దిగి తన బ్యాగును మర్చిపోవడం జరిగింది. కండక్టర్ బస్సు లో ఉన్న బ్యాగును గమనించి పరకాల



డిపో మేనేజర్ కు సమాచారం ఇచ్చి బాధితులకు తమ బ్యాగును అప్పచెప్పి తన నిజాయితీని చాటుకున్నారు. ఆ బ్యాగులో 30 వేల నగదు, మూడు తులాల బంగారం, 20 తులాల వెండి తో పాటు ఒక మొబైల్ ఫోన్ ఉందని నిజాయితీగా వ్యవహరించిన బస్ కండక్టర్ సాంబయ్యను డిపో మేనేజర్ అభినందించారు.

## గుండాల మండల కేంద్రంలో బతుకమ్మ ఆడిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో జరిగే సద్దుల బతుకమ్మ పండుగలో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని బతుకమ్మ ఆడారు.

## మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను తక్షణమే అరికట్టాలి..

**-ఐద్వా జిల్లా కార్యదర్శి గాడి పెల్లి ప్రమీల డిమాండ్**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** మంగళవారం రోజున కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో ఐద్వా మండల మహాసభ సందర్భంగా అల్లుగొండ సావిత్ర ఐద్వా జెండా ఆవిష్కరించడం అయినది. అనంతరం ఐద్వ మండల మహాసభ పొన్నాల జ్యోతి ,అధ్యక్షత వహించగా ఐద్వా మండల మహాసభకు ఐద్వా జిల్లా కార్యదర్శి గాడి పెల్లి ప్రమీల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో మహిళల పై హత్యలు ,అత్యాచారాలు ,మానభంగాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై అగత్యాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి 11 సంవత్సరాలు కావస్తున్న మోడీ మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేసినారు. అనంతరం కేసముద్రం మండల ఐద్వా అధ్యక్ష కార్యదర్శులుగా పొన్నాల జ్యోతి , అల్లుగొండ సావిత్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా మేకల నాగమణి, మేకల లక్ష్మి, చిక్కుడు కవిత ,జాన్పాటి జ్యోతి ,మేకల సాలమ్మ ,కవిత తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కబడ్డీ క్రీడలకు ఎంపికైన షేక్ షాహిద్

**-కబడ్డీ క్రీడలకు ఎంపికైన ఆటో డ్రైవర్ కుమారుడు**
**-జాతీయస్థాయిలో కబడ్డీ క్రీడలలో బంగారు పతకం సాధించారు**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఆర్పనపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ జానీ కుమారుడు షేక్ షాహిద్ ఇటీవల న్యూఢిల్లీలోని రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన ఓపెన్ నేషనల్ కబడ్డీ క్రీడల్లో బంగారు పథకం సాధించడంతోపాటు అంతర్జాతీయ క్రీడలకు ఎంపిక అయినట్లు తన కోచ్ గంధసిరి యాకాంబరం తెలిపారు. వచ్చేనెల లో జరగబోయే ఏషియన్ కబడ్డీ క్రీడల్లో భారత్ దేశపు జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించబోతున్నాడు ఈ సందర్భంగా షాహిద్ మాట్లాడుతూ బంగారు పతకం సాధించడం చాలా సంతోషకరంగా ఉంది అని వెల్లడిస్తు రాష్ట్ర ప్రభుత్వం తనకి అర్హత గల ప్రభుత్వ ఉద్యోగం కేటాయిస్తే తనకి తన కుటుంబానికి ఆర్థిక కష్టాలు ఉండవునీ, మంచి ఉద్యోగం కేటాయించినట్లయితే క్రీడల్లో మరింత పటిష్టంగా రాణిస్తు భారతదేశానికి గొప్ప పేరు తీసుకుని వస్తానని పేర్కొన్నాడు.

## ప్రజలందరూ ఆనందంగా పండుగలను జరుపుకోవాలి

**-పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత**
**-ప్రజలందరూ ఆనందంగా పండుగలను జరుపుకోవాలి పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత**



**తరంగాలు/ పరకాల** పరకాల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందముగా నిర్వహించుకునే సద్దుల బతుకమ్మ మరియు విజయదశమి దసరా పండుగలను తేదీ 10-10-2024 గురువారం రోజున "సద్దుల బతుకమ్మ తేదీ 12-10-2024 శనివారము రోజున "విజయదశమి దసరా పండుగలను ప్రభుత్వ పక్షమున స్థానిక కుంకుమేశ్వర స్వామి దేవస్థానము ప్రాంగణము ఖాళీ స్థలం ప్రస్తుత పశువుల సంత స్థలములో నిర్వహించబడుకు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్, పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ పాలకవర్గం మరియు పండితుల సూచనలతో ఏర్పాట్లు నిర్వహించడం జరిగింది. కావున ప్రజలందరూ ఆనందంగా పండుగలను జరుపుకొని సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

# యువకులను క్రీడలవైపు మళ్లించాలి





**-ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్**

తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నీమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ ప్రారంభించడం జరిగింది.. అనంతరం క్రీడాకారులతో కలసి వాలి బాల్ ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో క్రీడలు అంతరించిపోతున్నాయి.ఇలాంటి శారీరక నైపుణ్యంతో పాటు మానసిక నైపుణ్యం పెంచే క్రీడలను యువకులకు నేర్పించాలి.తద్వారా యువకులు బలంగాను ఆరోగ్యంగాను ఉంటారు అని అన్నారు. సామాజిక మాధ్యమాలకు బానిసలు అవుతున్న విద్యార్థులను ఇలాంటి క్రీడలపై తమ దృష్టిని మళ్లించాలని తల్లి తండ్రులను, పాఠశాలలను కోరుతున్నాము అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, క్రీడాకారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## తన లక్ష్యం పెద్దది తన ఆశయం గొప్పది

**-తుమ్మల యుగంధర్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

విద్యా,వైద్యం,వ్యవసాయ,ఉపాధి కల్పన వైపు,తన అడుగులు....తన లక్ష్య సాధన కోసం చేసే పోరాటంలో ఎదురయ్యే అవరోధాలను సాదరంగా ఆహ్వానిస్తూ "నిబద్ధత"నే ఆయుధంగా చేసుకుని చేయి చేయి కలుపుకుంటూ,లక్ష్య సాధన వైపు వడివడిగా అడుగులు వేస్తూ,గమ్యం ముద్దాడేదాకా పట్టువదలని ధీరత్వం సొంతం....పేద ప్రజల జీవితాల్లో మార్పు కోసం తండ్రి అడుగుజాడలే ఆలంబనగా ప్రజాసేవే మార్గంగా,జనం కోసం చేసే అలుపెరుగని పోరాటంలో "నిజాయితీ"నే తన అస్త్రం.....చేసే ప్రతి పనిలో నిబద్ధత...చెప్పే ప్రతి మాటలో నిజాయితి.. అడుగు అడుగులో పారదర్శకత.ొకులం లేదు,మతం లేదు ప్రజాసేవే తన అభిమతం...జనం కోసం"యుగంధర్"అన్న చేసే సేవా యజ్ఞంలో మేము సైతం అంటూ యువత కథం తొక్కుతుంది.జై తుమ్మల యుగంధర్ అన్న.

## మార్కెట్ కూలీలకు రేట్లు కుదిరని ఏకాభిప్రాయం



తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:

కేసముద్రం మార్కెట్లో పనిచేస్తున్న కూలీ రేట్లు పెంచాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సమక్షంలో చర్చలు నిర్వహించి ఇరుపక్షాల మధ్యన సానుకూల ఏకాభిప్రాయం రానందున తిరిగి ఈనెల 15 నిర్వహించాలని వాయిదా వేసినానంతరం ఐఎఫ్టియు అనుబంధ కూలీ యూనియన్ సమావేశమై యూనియన్ అధ్యక్షులు సకినాల ఐలయ్య అధ్యక్షతన తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులు సమన్వయంతో తమ రేట్లు సాధించుకోవాలని ఇప్పటికే కార్మికుల అనైక్యత కారణంగా పెంచుకోవలసిన రేటు గడువు తమ రేట్ల సాధన కోసం కలిసికట్టుగా ఉద్యమించాలని మార్కెట్లో ప్రధానంగా ఉన్నటువంటి ఐఎఫ్టియు యూనియన్ కార్మికులంగా ఏవైతే హక్కులడుగుతున్నామో బాధ్యతలను కూడా గుర్తురగాలని మార్కెట్కు సరుకులు తీసుకు వచ్చిన రైతుల పట్ల ఎలాంటి ఇబ్బందులు గురి చేయకుండా రైతును సజావుగా ఇంటికి పంపించే విధంగా కార్మికుల మెదలాలని కేసముద్రం మార్కెట్కు ఉన్నటువంటి ఒక గొప్ప పేరును నిలబెట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు బొమ్మగాని వెంకన్న హమాలి యూనియన్ నాయకులు మిట్ట గడుపుల వెంకన్న, బండి రాజు, కూలీ యూనియన్ నాయకుల సకినాల ఐలయ్య, రాధమ్మ, సాంబ లక్ష్మి, జాటోత్ మంజుల, ఆంగోతు తారా, దండు ఎలిశమ్మ, అందేనీల, తార, లలిత, ఏమి, ఈరమ్మ, శిరీష, పద్మ, నీలమ్మ, వసంత, సమ్మక్క, విజయ, రజిత, సుమతి, రంగమ్మ, రుక్కమ్మ, కమిలి, సరస్వతి, కవిత, శిరీష, వెంకన్న, కిషన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే




తరంగాలు/ పరకాల

సద్దుల బతుకమ్మ నిమజ్జనం కార్యాక్రమంలో పాల్గొనే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈరోజు పరకాల పట్టణ కేంద్రంలోని పశువుల సంత & సద్దుల బతుకమ్మ నిమజ్జనం చేసే దామెర చెరువు స్థలాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ముఖ్యంగా పిల్లలను చెరువులవద్దకు అనుమతించవద్దని నిమజ్జనం ప్రదేశంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



తరంగాలు -మహబూబాబాద్

ప్రజలు ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో జిల్లా స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల కు సంబంధించి వచ్చిన మొత్తం (74) దరఖాస్తులను అధికారులు పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్.పి.సీ.ఈ.ఓ నర్మద,డి.సీ.ఓ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న,ఏ.డి.సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, గ్రౌండ్,వాటర్ అధికారి సురేష్, డి.పి.ఓ హరిప్రసాద్, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి నిరుద్యోగ యువతి,యువకులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలి

**-ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) డివిజన్ అధ్యక్షులు గెడం సుభాష్,మండల అధ్యక్షులు తుడసం భాస్కర్**



తరంగాలు/ ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి ::

తిర్యాణి మండలంలోని ఉపరితల బొగ్గు గనుల్లో స్థానిక నిరుద్యోగ ఆదివాసి యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) డివిజన్ అధ్యక్షులు గెడం సుభాష్, మండల అధ్యక్షులు తుడసం భాస్కర్ సింగరేణి అధికారులను కోరారు. మంగళవారం గోరేటిలోని జిఎం కార్యాలయాన్ని సందర్శించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసిత ప్రాంతమైన తిర్యాణి మండలంలో చదువుకున్న ఆదివాసి యువకులకు సరైన ఉపాధి అవకాశాలు లేక రోడ్డున పడుతున్నారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వాసిత ప్రాంతాల అభివృద్ధి,ఉపాధి అవకాశాల కోసం కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్న అవి బూడిదలో పోసిన పన్నీరులా తయారైందన్నారు. ఆ ఫలాలేవి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సీఎం 80 శాతం ఉద్యోగాలు అనే జీవోను విడుదల చేశారని దీన్ని దృష్టిలో పెట్టుకొని పని చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాలు పరిరక్షింపబడాలంటే ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి, ఉపాధి అవకాశాలతోనే సాధ్యమవుతుందన్నారు. సింగరేణి పరిధిలో ఉన్నటువంటి సెక్యూరిటీ గార్డ్, సూపర్వైజర్ తదిత ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని కోరారు. నైపుణ్యం లేని యువతను గుర్తించి వారికి తగిన రంగాలలో శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు.అదేవిధంగా మనలోని గిరిజన పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, పేదరికం, తల్లిదండ్రులు లేని పిల్లలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడులు దెబ్బ, హాయ్ ఆదివాసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ళలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలులో అన్నదానం కార్యక్రమం

**-అన్నదాతలు భాషబోయిన ముత్తమ్మ శంకరయ్య**



తరంగాలు,ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో వినాయక ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గ దేవి నవరాత్రి ఉత్సవలలో భాషబోయిన ముత్తమ్మ శంకరయ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ , భాషబోయిన సత్యనారాయణ, ఎరుకల స్వామి, భాషబోయిన రాములు, కూరెళ్ళ రమేష్, భాషబోయిన ఐలయ్య, పాండు మరియు వినాయక ఫ్రెండ్స్ యూత్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గుండాల మండల కేంద్రంలో బతుకమ్మ వేడుకలు

**-పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య - అనిత దంపతులు**






తరంగాలు, ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి సతీమణి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి అనిత మహిళలతో కలసి బతుకమ్మ ఆడారు.అనంతరం దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పండుగకు విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య - అనిత దంపతులకు గ్రామస్థులు, మహిళలు, పెద్ద ఎత్తున్న స్వాగతం పలికారు.

## కిషన్ పుర లో ప్రభుత్వ వైద్య శిభిరానికి భారీ స్పందన

**-జి ఎం హెచ్ వైద్య అధికారిని డాక్టర్ గీత**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ వైద్య అధికారిని డాక్టర్ గీత ఆధ్వర్యంలో 6వ డివిజన్ కిషన్ పురలో నిర్వహించిన ప్రభుత్వ ఉచిత వైద్య శిభిరంలో కాలనీ ప్రజలతో పాటు నలుగురికి ఆదర్శం మన నాయిని కుటుంబం అహం భావం లేని ఆత్మీయ కుటుంబం ప్రజలలో తానుకూడా ఒకడినేనని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసుకుని,మందులు తీసుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి యొక్క తండ్రి నాయిని నరేందర్ రెడ్డి,సోదరుడు నాయిని సత్యనారాయణ రెడ్డి 6వ డివిజన్ కిషన్ పుర లో నిర్వహించిన ప్రభుత్వ ఉచిత వైద్య శిభిరంలో పరీక్షలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయిని శైలేందర్ రెడ్డి,కిషన్ పుర అధ్యక్షులు అనంత్ కుమార్,సతీష్,రవీందర్,వైద్య అధికారిని గీత, సిబ్బంది రాజేష్, సంధ్య,కౌర్,మౌనిక,రామేశ్వరి తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్ సంస్థలకు రైతుల వ్యవసాయ భూములను

-అప్పగించే ప్రయత్నం చేస్తున్న మోడీ ప్రభుత్వం

-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సిటీ గాంధీభవన్లో రెండు రోజులపాటు జరుగుతున్న రైతుల జాతీయస్థాయి సమావేశాలకు హాజరు అయిన సోమిడి శ్రీనివాస్ అక్టోబర్ 7,8 తేదీలలో దక్షిణ భారతదేశ 5 రాష్ట్రాల నుండి బెంగళూరు లో ఎస్ కే ఎం ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశాలు లో పాల్గొన్న సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ...దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న రైతుల యొక్క వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం కుట్రలను ఎప్పటికప్పుడు పసిగడుతూ దేశ రైతాంగాన్ని చైతన్యం చేయడానికి భారతదేశ దక్షిణాది రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాలలో జిల్లాలలో ఉన్న రైతు సంఘాలు గ్రామీణ స్థాయిలో రైతులు,దేశవ్యాప్తంగా






సంఘటితంగా చేస్తూ వ్యవసాయ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. అదేవిధంగా రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టబద్ధత చేయాలి,రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని అదేవిధంగా రైతులు సేద్యం చేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇస్తూ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను వీరికి వర్తింప చేసే విధంగా ఉండాలని,ఢిల్లీ రైతాంగ పోరాటంలో చనిపోయిన రైతు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియ ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని మోడీ ప్రభుత్వం వ్యవసాయం నిర్వీర్యం చేయడానికి ఎరువులపై సబ్సిడీలను ఎత్తివేస్తూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా,స్వామినాథన్ సిఫారసులను అమలు చేయకుండా చూస్తుంది అని అన్నారు.పూర్తిస్థాయిలో వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నలకు పైన తెలిపిన అంశాలు అమలు చేయకపోవడం దీని కి నిదర్శనం అని అన్నారు రైతాంగం ఐక్యతగా ఉంటూ ఇట్టి ప్రయత్నాలను తిప్పి కొట్టవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా రైతాంగానికి పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య ఇంకా ఇతరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపకల్పన

-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

-నవంబర్ 6 లోపు గ్రాడ్యుయేట్,టీచర్స్ స్థానాల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటర్ నమోదు గడువు

-ఎమ్మెల్సీ ఓటర్ దరఖాస్తు గడువు పై విస్తృత ప్రచారం నిర్వహించాలి

-అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు, పట్టభద్రులు మరోసారి కొత్తగా తమ ఓటును నమోదు చేసుకోవాలి

-డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాల స్వీకరణ

-గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లా కలెక్టర్ కు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించిన సీఈఒ





తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :

రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు,పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం తేదీ29.3.2025 న ఖాళీ కానున్నందున,వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు. ఓటర్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదు పై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు , పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. నవంబర్ 1,2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్ 1,2024 కంటే 3 సంవత్సరాల క్రితం (1 నవంబర్ 2021) నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్ట భద్రులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా ceotelangana.nic.in అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువు పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల , ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు , అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటర్ గా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల పై కలెక్టర్లకు శిక్షణ అందించారు

## రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్

# సాధించిన ముసుకు రాజు

-గ్రామీణ ప్రాంతానికి చెంది డాక్టరేట్ సాధించడం అభినందనీయం

-అభినందించిన పలువురు అధ్యాపకులు,పరిశోధకులు

-డాక్టరేట్ బహుకరించిన విభాగానికి రుణపడి ఉంటాను ముసుకు రాజు



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

కాకతీయ విశ్వవిద్యాలయంలో ముసుకు రాజు డాక్టరేట్ సాధించారు.అంతర్జాతీయ సంబంధాలపై విశ్లేషణ పరిశోధన కొనసాగించిన రాజనీతి శాస్త్ర పరిశోధక విద్యార్థి ముసుగు రాజుకు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది.మారుమూల ప్రాంతానికి చెందిన రాజు డాక్టరేట్ సాధించడం గర్వకారణం పట్టుదలతో పరిశోధనను పూర్తిచేసి సమర్పించిన పరిశోధన పత్ర అంశం "ఇండియా అండ్ చైనా అస్ ఎమర్జింగ్ పవర్స్: థి చైంగింగ్ గ్లోబల్ ఆర్డర్ ఏ కేస్ స్టడీ అంశంకు గానూ డాక్టరేట్ ప్రకటించినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నరసింహాచారి తెలిపారు.వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ముసుకు రాజు రాజనీతి శాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ బద్దంరెడ్డి సంజీవరెడ్డి పర్యవేక్షణలో తన పరిశోధన పూర్తిచేసిన తీతీస్ సమర్పించిన రాజుకు డాక్టరేట్ ప్రదానం చేయభడటం గర్వకారణం. డాక్టరేట్ సాధించిన ముసుకు రాజును రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య,బిఓఎస్ డాక్టర్ కృష్ణయ్య, ప్రొఫెసర్ రామచంద్రం, ప్రొఫెసర్ వీరన్న, డాక్టర్ హరిప్రసాద్, డీన్ ప్రొఫెసర్ తాళ్ళపెల్లి మనోహర్, డాక్టర్ నాగరాజు,డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కిషోర్, పరిశోధక విద్యార్థులు తాళ్లపెల్లి నరేష్, సుమన్, రమేష్, అధ్యాపకులు కృష్ణ, సోలేటి లక్ష్మీనారాయణ, సారంగపాణి అభినందించారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం....

-పత్రికలలో వచ్చే కథనాలు పూర్తిగా అవాస్తవం



తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:

దానమిచ్చిన భూమిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని అవాస్తవాలను ప్రచారం చెయ్యొద్దని బాధితులు వెన్ను ఎల్లయ్య,జెరినా అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు విలేజ్ గ్రామంలో పత్రిక విలేకరులతో వారు మాట్లాడారు... విలేజ్ గ్రామ పంచాయతీకి చెందిన ఈరసాని రామ్మోహన్ రెడ్డి గత 40 సంవత్సరాల క్రితం వెటర్నరీ హాస్పిటల్ ఆర్అండ్బి రోడ్డు మధ్య గల 15 ఫీట్ల ఖాళీ స్థలాన్ని తమకు దానంగా ఇచ్చారని తెలిపారు.ఈ క్రమంలో అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం తమకు ఇంటి నెంబర్,నల్లా కలెక్షన్,కరెంటు కనెక్షన్ ఇచ్చారని తెలిపారు.దీంతో రామ్మోహన్ రెడ్డి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తమకు రిజిస్ట్రేషన్ చేయించారని పేర్కొన్నారు.రామ్మోహన్ రెడ్డి ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేయించాడే తప్ప తమ వద్ద ఎలాంటి ప్రతిఫలం ఆశించలేదని చెప్పారు.కానీ విలేజ్ గ్రామ పంచాయతీకి చెందిన కొందరు వ్యక్తులు కావాలనే తమకు దానం ఇచ్చిన స్థలంపై అసత్యపు ఆరోపణలు చేయడం తగదన్నారు.దానం ఇచ్చిన స్థలం వెటర్నరీ హాస్పటల్ కు,పక్కన ఉన్న స్థూపానికి ఎలాంటి సంబంధం లేదన్నారు.దానమిచ్చిన భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.విరాళం ఇచ్చిన భూమిపై రాజకీయం చేయొద్దని ఈ సందర్భంగా వారు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జవ్వాజి ధనమ్మ,వేల్పుల లక్ష్మీ,సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు....

## రుద్రేశ్వర స్వామిని దర్శించుకున్న

-ఎంపీ డా.కడియం కావ్య



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా హన్మకొండ చారిత్రాత్మక వేయి స్తంభాల ఆలయంలోని రుద్రేశ్వర స్వామిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం వేయి స్తంభాల ఆలయంలో నెలకొల్పిన దుర్గా మాత అమ్మవారికి ప్రత్యేకంగా నిర్వహించిన గాజుల పూజ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రుద్రేశ్వర స్వామి ఆశీస్సులు,దుర్గా మాత దీవెనలు ప్రజలందరిపై ఉండాలని,ప్రతీ ఒక్కరూ సుఖ శాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.అలాగే ప్రజలందరికి సద్దుల బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## శాకాంబరిదేవీ అవతారంలో

# దర్శనమిచ్చిన అమ్మవారు



తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో శ్రీదేవీ శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి.6 రోజు అమ్మవారు శాకాంబరిదేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. లలితా సహస్రనామ పారాయణం చేశారు. అర్చకులు కలకోట రాంబాబు, శ్రవణ్, ప్రశాంత్ ల నేతృత్వంలో అన్నపూర్ణాదేవీకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టేబోయిన పాపా రావు మృతి

-నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మండల గూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టేబోయిన పాపా రావు, హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం కన్నుమూశారు. ఆయన మృతిపై మండలంలో తీవ్ర విచారం వ్యక్తమైంది.ఈ సమాచారం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మరియు తిప్పన విజయసింహా రెడ్డి వెంటనే కట్టేబోయిన పాపా రావు నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, కుందూరు వీరకోటి రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, అంగోతు హాతీరాం నాయక్, కంపాసాటి శ్రీనివాస్, మధుసూదన్, వినోద్ నాయక్, గిరి, రవి, మేక రాంబాబు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.కట్టేబోయిన పాపా రావు మృతితో స్థానికంగా ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ పలువురు నాయకులు, గ్రామస్థులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఎల్లమ్మ చెరువు తూము వద్ద ఏర్పడిన గండి పూడ్చివేత...

-పోలీసులు తమ కర్తవ్యం తో పాటు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం...

-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు,ఎస్సై శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు...




**తరంగాలు ప్రతినిధి/ ఐనవోలు :**

ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామ ఎల్లమ్మ చెరువు తూము వద్ద లీకేజీ రావడంతో గ్రామస్తుల సమాచారం మేరకు ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్థానిక ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ కు విషయం తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎస్సై గ్రామ ప్రజలు,జేసీబీ సహాయం సహకారంతో గండి పూడ్చి రైతుల పొలాలను కాపాడారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు,ఎస్సై శ్రీనివాస్ కు గ్రామ ప్రజలు, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా పోలీస్ అధికారులు తన కర్తవ్యంతో పాటు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని అన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన

-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తరంగాలు /ఐనవోలు:**



ఐనవోలు మండలం వెంకటపురం గ్రామంలో ఇటీవల పిడుగుపాటుతో కూకట్ల రాజు (25),దౌతుబాజీ శ్రావణి (17)మృతి చెందారు. మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసాలకు వెళ్లి మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించి, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ







-జిల్లా కలెక్టర్ డా సత్య శారదా.

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా...పూలను పూజించి దేవతలుగా చూసుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని వరంగల్ జిల్లా కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ గజిటెడ్, నాన్ గజిటెడ్, రెవిన్యూ, 4వ తరగతి ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మన పండుగ, సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అని, తొమ్మిది రోజుల పాటు ఆడ బిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలును బతుకమ్మలుగా పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అని అన్నారు. దేశంలో పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలోని ఉందని తెలిపారు. ఈ పండుగను ప్రజలందరూ సుఖ, సంతోషాలతో జరుపుకోవాలని, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా అన్ని శాఖల నుండి తీసుకువచ్చిన బతుకమ్మలను సందర్శించి ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి,టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, జిల్లా అధికారులు రామ్ రెడ్డి, డాక్టర్ వెంకటరమణ, హైమావతి, నీరజ, కౌసల్య ,పుష్పలత, భాగ్యలక్ష్మి ,కల్పన, సత్యవాణి, సౌజన్య, ఉమారాణి, మెప్మా రేణుక, సంధ్యారాణి, అనురాధ, పార్థసారధి, డాక్టర్ బాలకృష్ణ,రాజ్ కుమార్, రియాజ్, టీజీవోస్ బాధ్యులు ఫణికుమార్, శ్రీకాంత్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి సదానందం, అసోసియేట్ అధ్యక్షులు హేమా నాయక్, జిల్లా బాధ్యులు గద్దల రాజు, వంశీ, దుర్గారావు, మధుచంద్ర, రమాదేవి, సౌజన్య, రజనీకాంత్, శ్రీనివాస్, రామకృష్ణ, చిరంజీవి, గణేష్, కిరణ్ కుమార్, రాజేష్, కుమార్, రఘు, నాల్గవ తరగతి ఉద్యోగులు భాను ప్రకాష్, మల్లేశం, మనీలా తదితర ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఉద్యమకారుల పక్షాన ఉన్నట్టా...! లేనట్టా...! స్పష్టత ఇవ్వాలి...!!

-తెలంగాణ ఉద్యమకారుడు సామాజికవేత్త బట్టు సాంబయ్య..

**తరంగాలు/ నల్లబెల్లి:**

ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఉద్యమకారుల పక్షాన ఉన్నట్టా... లేనట్టా... స్పష్టత ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు సామాజికవేత్త బట్టు సాంబయ్య అన్నారు.మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల త్యాగాల ఫలితంగ ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల మద్దతుతో గెలిచిన ప్రజాప్రతినిధులు, ప్రజాస్వామిక వాదులు తెలంగాణ ఉద్యమకారుల ఆవేదనను అర్థం చేసుకొని భవిష్యత్తు కాలంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం జరిపే పోరాటానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కోదండ రామ్ నేతృత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్విరామంగా అంబేద్కర్ సెంటర్ ను ఉద్యమ సెంటర్ గా మార్చి 736 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టి ఉద్యమకారులకు భరోసాకల్పిస్తు ఉద్యమంలో భాగస్వామ్యం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగింది.గత ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మూలంగా ఉద్యమకారులకు అనేక విధాలుగా నష్టం జరిగింది. దీన్ని గ్రహించిన ఉద్యమకారులు ప్రభుత్వం మారితేనే మా బ్రతుకులు మారుతాయని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించి,నిర్మాణానికి అయ్యే



ఖర్చు సుమారుగా 5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రతి నెల 25 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు లాభం జరుగుతుందని ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అధికారంలోకి తీసుకు రావడం జరిగింది. అదేవిధంగా నర్సంపేటలో అంబటి శ్రీనివాస్ పిలుపుమేరకు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా నర్సంపేట శాసనసభ్యుడిగా దొంతి మాధవ రెడ్డి ని గెలిపించాలని మద్దతు ఇవ్వాలని కోరారు. దొంతి మాధవ రెడ్డి గెలిస్తే మా బతుకులు మారుతాయి అని భావించి వారి కోసం కృషి చేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం మూలంగా మనోవేదనకు గురై ఉద్యమ నాయకుడు అంబటి శ్రీనివాస్ ని కలిసి మొరపెట్టుకున్న సందర్భంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయానికి రావడం జరిగింది.తేదీ:06-10-2024 సోమవారం రోజున అంబటి శ్రీనివాస్ నేతృత్వంలో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందర్నీ సమీకరించి నర్సంపేట సిటిజన్ క్లబ్ లో ఉద్యమకారుల సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యుడు జన సమితి పార్టీ అధ్యక్షులు,తెలంగాణ ఉద్యమ రాధసారధి ప్రొఫెసర్ కోదండరాం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ని ఆహ్వానించడం గత వారం రోజుల క్రితమే జరిగింది. హైదరాబాదు నుండి ప్రొఫెసర్ కోదండరాం రావడం జరిగింది కానీ ఉద్యమకారుల మద్దతుతో గెలుపొందిన మన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాత్రం రావడం కుదరలేదు ఉద్యమకారులు అందరూ మా సమస్యలు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతే శాసనమండలిలో కోదండరామ్ అసెంబ్లీలో దొంతి మాధవ రెడ్డి మాట్లాడి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి ఉద్యమకారులకు న్యాయం చేస్తారని వినతి పత్రాలను తయారు చేసుకొని సమావేశానికి రావడం జరిగింది కానీ ఎమ్మెల్యే రాకపోవడంతో ఉద్యమకారులు ఆశ్చర్యానికి గురయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ మా ఎమ్మెల్యే ఉద్యమకారుల సమస్యలు వినడానికి కూడా రాకపోవడానికి కారణం ఏమిటి అని ఆందోళన చెందారు.ఉద్యమకారుల పక్షాన ఉన్నట్టా లేనట్టా అన్న సందేహం మొదలయిందని ఇప్పటికైనా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఉద్యమకారుల పట్ల తనకున్న కమిట్మెంట్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బొట్ల పవన్. పరికి నవీన్, కొయ్యడ కుమారస్వామి, కొత్తగట్టు ప్రభాకర్, సామల దేవేందర్, ఓదెల రవి, గాదం శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, పప్పు విజయ్ కుమార్, పల్లికొండ రవి, బొట్ల దయాకర్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు...

-జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వేడుకల్లో నాయిని నీలిమ రెడ్డి

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

హనుమకొండ డీసీసీ భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమారెడ్డి, కార్పొరేటర్ సయ్యద్ విజయ రాజాలి... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు ఎంతో చరిత్ర ఉందని తెలంగాణలోనే బతుకమ్మ పుట్టిందని తొమ్మిది రోజులపాటు వాడవాడల్లో బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో



నిర్వహించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సోమా కరుణ శ్రీ, రాణి,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షురాలు గడప రమాదేవి,ప్రధాన కార్యదర్శులు అనిత,కొంటె సుకన్య,బత్తుల స్వాతి,లహరి,జిల్లా మహిళా నాయకులు సమతా, స్వప్న,యూత్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు శ్వేత,మండల అధ్యక్షురాలులు నీలం రజిని,మండల ఎస్ సి సెల్ అధ్యక్షురాలు తాళ్లపెల్లి మేరీ,బ్లాక్ అధ్యక్షురాలు బొంత సుజాత, మానుక విజయ,గాండ్ల శ్రావంతి,డివిజన్ అధ్యక్షులు,తేల్ల సుగుణ, మున్ని,ఇందిరా, రాజేశ్వరి ,మానస, రమణి, రజిత,ఝాన్సీ, సుగుణ, స్వరూప,కళ్యాణి, సృజన,స్వాతి,లత, మౌనిక,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పువ్వులను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ





## - మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి
## -వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
## -కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు







**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

పువ్వులను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని,మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలను మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్,టీజీఓస్,ట్రెస్సా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో రెవెన్యూ,వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్,పౌరసరఫరాలు, పంచాయతీ రాజ్,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,తదితర శాఖల మహిళా ఉద్యోగులు, తీరొక్క పూలతో పేర్చిన భారీ బతుకమ్మలతో కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్నారు.బతుకమ్మల చుట్టూ మహిళా ఉద్యోగులు చేరి బతుకమ్మ పాటలకు కోలాటం వేస్తూ నృత్యాలతో సందడి చేశారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు బతుకమ్మ పాటలను ఆలపించి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు ఎన్నో తరాల చరిత్ర ఉందన్నారు. తెలంగాణలో బతుకమ్మ పుట్టిందని,కాకతీయ, శాతవాహనుల శాసనాల్లో బతుకమ్మ చరిత్ర ఉందన్నారు. శతాబ్దాలు మారిన తరాలు మారిన బతుకమ్మ మనతోనే ఉందన్నారు. బతుకమ్మ పండుగను చెరువుల పండుగ కూడా చెప్పుకోవచ్చని అన్నారు.తన చిన్నప్పుడు బతుకమ్మ పండుగ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.తొమ్మిది రోజులపాటు వాడవాడల్లో బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు.

**-వరంగల్ పశ్చిమ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ** బతుకమ్మ పండుగకు యావత్తు రాష్ట్రంలోనే వరంగల్ కు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ, దసరా, దీపావళి ప్రధాన పండుగలు అని పేర్కొన్నారు. మన సాంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించేలా ముందుకు తీసుకెళ్లాలన్నారు. జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో కలెక్టర్, కమిషనర్లు ముందుకు తీసుకెళు న్నారని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. **వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ** తెలంగాణ అంటేనే బతుకమ్మ అని, బతుకమ్మ పండుగకు ప్రపంచ ఖ్యాతి లభించిందన్నారు. మహిళా ఉద్యోగులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ** జిల్లా కలెక్టరేట్లో టీఎన్జీవోస్,టిజివోస్, ట్రెస్సా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. బతుకమ్మ వేడుకలను నిర్వహించడం పట్ల ఆయా సంఘాల నాయకులకు అభినందనలు తెలియజేశారు.

సమావేశం అనంతరం ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కెఆర్ నాగరాజు తదితరులకు జ్ఞాపికలను అందించి శాలువాలతో సన్మానించారు.వివిధ ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు తీసుకొచ్చిన బతుకమ్మలను ఎంపీ, ఎమ్మెల్యేలు,కలెక్టర్ తిలకించారు. మహిళ ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. పలు శాఖల మహిళా ఉద్యోగులు తయారుచేసిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమంగా నిలిచిన బతుకమ్మలకు బహుమతులను ప్రధానం చేశారు.టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ సభాధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జెడ్పి సీఈవో విద్యాలత,డిఆర్డిఓ నాగ పద్మజ,స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు భాస్కర్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సోమయ్య, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దాస్య నాయక్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాలుష్య కోరల్లో వనపర్తి.



కోర్టు దగ్గర జడ్జి క్వార్టర్స్ అండ్ పోలీస్ క్వార్టర్స్ బ్యాక్ సైడ్



శ్రీనివాసపురం రోడ్డు ఎమ్మెల్యే ఇంటికి దగ్గరలో ఈ చెత్తను పక్కల నుంచే ఎమ్మెల్యే రోజు ఇంటికి పోతాడు. ( భయంకరమైన దుర్వాసన వస్తది )

## -చెత్త పన్ను చెల్లించిన తప్పని తిప్పలు
## -సామాజిక స్పృహ లేని ప్రజలు
## -బాధ్యతారహిత్యమైన అధికారులు
## -పట్టుదలతో పని చేయని ప్రజా ప్రతినిధులు

**వనపర్తి తరంగాలు**

వనపర్తి మునిసిపల్ పరిధిలో శ్రీనివాసపురం, మర్రికుంట,పెబ్బేర్ రోడ్డు,గోపాల్పేట్ రోడ్డు, పాలిటెక్నిక్ ఆవరణము, పోలీస్ క్వార్టర్స్ బ్యాక్ సైడ్ పీర్లగుట్ట పలు ప్రాంతాలు కాలుష్యం చెత్త సేకరణ సరిగా లేదు కుళ్ళిన వాసన కుక్కల మలమూత్ర విసర్జాలు, బాటసారులు, నివాస ప్రాంతంలోని ప్రజలు, దుర్గంధ వాసనను భరించలేకపోతున్నారు. కోర్ట్ ఆవరణలో సైతం చెత్త నిర్వహణ సరిగా లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పోలీస్ క్వార్టర్స్ , ఎమ్మెల్యే ఇంటికి వెళ్లే దారి, జడ్జిలు ఉండే నివాస ప్రాంతంలో చెత్త సేకరణ నిర్వహణ సక్రమంగా లేదంటే ఇక స్లమ్ ఏరియాలో పరిస్థితి ఏంటో ఒకసారి మనము ఊహించుకోవచ్చు. నెలనెలా చెత్త పన్ను చెల్లిస్తున్న కూడా నిర్వహణ సరిగా లేకపోవడం క్షేత్రస్థాయిలోమునిసిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం బాగా కనబడుతుందితెలుస్తుంది.

నల్లా బిల్లులు హౌస్ టాక్స్ లు వసూలు చేయడానికి పదుల సంఖ్యలో అధికారులు వస్తారు, కానీ, కింది స్థాయి ఉద్యోగులు పనిచేస్తున్నారా లేదా అని చూసుకోవడానికి అధికారులు ఏనాడు కూడా సరైన పరివేక్షణ లేదని కనబడుతుంది.నెల నెల పన్నులు తీసుకుంటున్నప్పటికీ, పర్యవేక్షణ కరువైందని పట్టణవాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, హొటల్ నిర్వాహణ, పలు కాలనీలో బహిర్గత మల విసర్జన చేయడం, ప్రభుత్వ మరియు ప్రైవేటు వ్యవస్థలలో, పరిశుభ్రత బోర్డులు, లేకపోవడంవలన, ప్రజలు బాధ్యతాయుతంగా ఉండకపోవడం, ఆరోగ్య అలవాట్ల పైన సరైన అవగాహన కల్పించలేకపోవడం, వాటి పైన ప్రభుత్వ యంత్రాంగం మరియు, మేధావి వర్గం కూడా విఫలమైందని చెప్పవచ్చు.వ్యర్థ పదార్థాలను కాల్చడం మూలంగా, మరియు రోడ్డుపక్కలనే చెత్తను కొన్నిసార్లు డంపు చేయడం వాటి నుంచి వచ్చే దుర్వాసనల వలన వ్యాధులకు గురవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కూడళ్లలో తప్ప మిగతా ప్రాంతాలలో, శుభ్రపరచడం కానీ శానిటేషన్ కాని చేయటం లేదని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్లాస్టిక్కవర్లు, కాళీ వాటర్ బాటిల్లు, మద్యం సీసాలు, రోడ్లకు ఇరుపక్కలగా కళ్ళకు కనపడుతుంటే, జిల్లా పరిధిలో ఇంత మంది అధికారులు, చూసి చూడనట్లు వెళ్తున్నప్పుడు, మేము సామాన్యులము ఏమి చేయగలము అని వారు( ప్రజలు) ప్రశ్నిస్తున్నారు? ఇలా చెబుతూ పోతే ఒకటి ఏంటి హొటల్లు, షాపింగ్ మాల్స్, కళాశాలలో, పాఠశాలలో, డ్రైనేజీలు, వీధిలైట్లు నిర్వహణ సరిగా లేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యాసంస్థలు, బస్టాండ్లు, పెద్ద పెద్ద హొటల్లో సైతం, పబ్లిక్ ప్లేసులు, పార్కులు పలు ప్రాంతాలలో మరుగుదొడ్లు సరిగా లేవు ఉన్న సరైన నిర్వహణ లేదు వీటన్నింటిపైనా పర్యవేక్షణ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తే బాగుంటుందని మరియు ప్రతి పౌరుడు బాధ్యతగా క్రమశిక్షణతో ప్రభుత్వ స్థలాలను అసాంఘిక కార్యకలాపాల కు కాకుండా బాధ్యతాయుతంగా వాడుకొని తమ వంతుగా శుభ్రతను పాటించాలని, అలా పాటించడానికి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే బాధ్యత ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బతుకమ్మ సందడి

## -కుటుంబ సమేతంగా హాజరైన
## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.బతుకమ్మ నవరాత్రులను పురస్కరించుకొని మహిళా పోలీస్ సిబ్బంది,అధికారులు కుటుంబం సభ్యులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా కలిసి వచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం...





**తరంగాలు /అడవిదేవులపల్లి :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడవిదేవులపల్లి ఎంపిడివో కార్యాలయంలో ఎమ్మెస్ఓ ఆర్ దస్రు నాయక్ వానాకాలం 2024 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఎంపిడివో( ఇన్చార్జి ) ఎండీ మొహాసిన్ బిన్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెస్ఓ దస్రు నాయక్ ధాన్యం కొనుగోలు అంశాలపై అధికారులకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. అనంతరం ఎంపిడివో (ఇంచార్జి)ఎండీ మొహాసిన్ బిన్ అహ్మద్ తో కలిసి వరి సన్నరకం, దొడ్డు రకాలకు వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేశారు.అనంతరం మండల కేంద్రంలోని పీహెచ్సీ సెంటర్ ను సందర్శించారు.ఓపి రిజిస్టర్ పరిశీలించి, వైద్య చికిత్స నిమిత్తం వచ్చిన వారితో వైద్యం సదుపాయలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శేషయ్య , సీసీ, వీఓఏ లు, తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని
# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతి పత్రం ఇచ్చిన ఆర్టిఐ కమిటీ




**హైదరాబాద్ తరంగాలు**

సోమవారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఆర్టిఐ కమిటీ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. సెక్షన్ 19(1)ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,అక్కెల్లి పవన్ కళ్యాణ్, అక్కెల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# గేమ్ చేంజర్ టీజర్ డేట్ ఛేంజ్




### దసరాకు కాదు...దీపవాళికి అంటూ తమన్ పోస్ట్

రామ్‌చరణ్- శంకర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' టీజర్ దసరాకు రావడం లేదు. దీపావళికి వస్తుందని తాజాగా దీనిపై సంగీత దర్శకుడు తమన్ పోస్ట్ పెట్టారు. టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దసరాకు టీజర్ రాలేదని నిరాశపడొద్దు ఫ్రెండ్స్. టీమ్ నిరంతరం ఆ పనుల్లోనే ఉంది. ప్రతినెలా ఒక లిరికల్ పాటను విడుదల చేయడం కోసం అన్ని పాటలకు లిరిక్స్ వర్స్ పూర్తి చేశాం. ఈ నెలలో అక్టోబర్ 30న ఒక పాట రానుంది. సినిమా డిసెంబర్ 20న కచ్చితంగా మీ ముందుకువస్తుంది' అని పోస్ట్ పెట్టారు. 'రా మచ్చా..' సాంగ్ వంద మిలియన్ల వ్యూస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక ఓ నెటిజన్‌కు రిప్లై ఇస్తూ.. దీపావళికి టీజర్ ఉంటుందన్నారు. 'దీని టీజర్ కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారని మేం అర్థం చేసుకోగలం. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. అవుట్‌పుట్ కోసం ఎక్కడా రాజీపడడం లేదు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. దసరాకు విడుదల కాకపోతే దీపావళికి టీజర్ ఉంటుంది. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ నేను ఎప్పటికప్పుడు అందిస్తుంటాను. మీరంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అడ్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై అంచనాలు పెంచాయి.



# చరిత్రను తిరగరాసిన 'తుంబాడ్'..

### రీ రిలీజ్‌లో రూ.35 కోట్ల కలెక్షన్స్

కొన్ని సినిమాలను మాటల్లో వర్ణించడానికి పదాలు చాలవు. డిక్షనరి కొనుక్కొని కొత్త కొత్త పదాలను వెతుక్కోవాల్సి ఉంటుంది. అలా మాటల్లో చెప్పలేని సినిమాల్లో 'తుంబాడ్' ఒకటి. మైథలాజికల్ హారర్ బ్యానర్‌లో వచ్చిన ఈ మూవీకి రాహి అనిల్ బార్వే, ఆనంద్ గాంధీ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఇక 2018లో చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టడమే కాకుండా రూ.13 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సరిగ్గా లేకపోవడం, కరోనా రావడంతో ప్రేక్షకుల ఆసక్తి చూపలేదు. అయితే లాక్‌డౌన్ టైంలో ఓటీటీలోకి వచ్చిన తర్వాత ఈ సినిమా దశ పూర్తిగా మారిపోయింది. ఈ చిత్రం చూసిన ప్రేక్షకులు ఇంత మంచి సినిమాను థియేటర్‌లో ఎలా మిస్ అయ్యామంటూ కామెంట్లు పెట్టారు. అయితే తాజాగా ఈ చిత్రం రీ రిలీజ్ అయిన విషయం తెలిసిందే. హిందీ భాషలో రీ రిలీజ్ అవ్వగా.. రీ రిలీజ్ అయిన సినిమాలలో సరికొత్త రికార్డును సృష్టించింది. సెప్టెంబరు 13న మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'తుంబాడ్' మొదటి వారమే కలెక్షన్ల సునామీ సృష్టించింది. ఫస్ట్ వీకే ఏకంగా రూ. 13 కోట్లు వసూళ్లను సాధించింది. ఇక రెండో వారం రూ.12 కోట్లు మూడో వారం రూ.4 కోట్ల వసూళ్లను రాబట్టి.. మొత్తం ఇప్పటివరకు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక రీ రిలీజ్ అయిన చిత్రాలతో ఇప్పటివరకు అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా ఈ చిత్రం రికార్డు సాధించింది. దీని తర్వాత స్థానంలో దళపతి విజయ్ నటించిన గిల్లీ చిత్రం ఉంది. ఈ సినిమా రూ. 32 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.





# పుష్ప-2 కోసం శరవేగంగా షూటింగ్

మూడేళ్ళుగా బన్నీ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప 2..అనేక కారణాల వల్ల ఈ సినిమా షూట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ క్రమంలో సినిమా రిలీజ్ డేట్ కూడా రెండు మూడు సార్లు మార్చారు. అందరి అభిమాన స్టార్ హీరోల నుండి సినిమాలు వస్తున్న బన్నీ ఫ్యాన్స్ కళ్ళు మాత్రం కాయలు కట్టాయి. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సుకుమార్ సినిమాని జెట్ స్పీడ్‌లో ముందుకు తీసుకెళ్తున్నాడు. ఓ వైపు గ్లిమ్స్, సాంగ్స్ అప్డేట్స్‌కి మంచి ఆదరణ లభించగా.. మరో రెండు వండర్ ఫుల్ అప్డేట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. పుష్ప మేకర్స్ ఇప్పటికే ఈ సినిమాని డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో షూటింగ్ లో వేగం పెంచిన దర్శకుడు సుకుమార్.. ఫస్ట్ హాఫ్ ఎడిట్ కాపీని లాక్ చేశారట. ఇక సెకండ్ హాఫ్ లో మిగిలి ఉన్న కొన్ని సన్నివేశాల షూట్ కోసం మూడు యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇందులో ఒక యూనిట్ రంపచోడవరంలో పని చేస్తుండగా మరో రెండు యూనిట్లు వైజాగ్, యానాంలో పని చేస్తున్నాయి. ఎట్టకేలకు సినిమా రిలీజ్ దగ్గరపడటం, షూటింగ్ చకచకా సాగుతుండటం అభిమానులలో జోష్ పెంచింది. పుష్ప 1లో ఉన్న క్యారెక్టర్లనే ఈ సినిమాలో కొనసాగిస్తుండగా జగపతి బాబు అడిషినల్‌గా యాడ్ అయ్యారు. ఇక సినిమాలో ఒక ప్రత్యేకమైన ఐటమ్ సాంగ్ కోసం మొదట శ్రీలీలను సంప్రదించిన దిశా పటానిని ఓకే చేశారు. అయితే ఈ సినిమాలోని ఒక పోస్టర్ విషయానికొస్తే.. ఎర్ర చందనం వ్యాపారాన్ని చిటికెన వేలుపై నిలబెట్టి చేయడగలడని సూచనగా దాన్ని హైలైట్ చేస్తున్నట్టు వినిపిస్తోంది. సుకుమార్ తెరకెక్కించే ప్రతి సీన్‌కు ఓ లాజిక్, కొన్ని రిఫరెన్స్‌లు ఉంటాయి. 'రంగస్థలం'లో జగపతిబాబు పాత్రకు పామును రిఫరెన్స్‌గా తీసుకున్నారు. సినిమా ప్రారంభంలో పామును ఏ విధంగా అయితే కొట్టి చంపుతారో అలాగే జగపతిబాబుని కూడా అలాగే కొట్టి చంపినట్లు చూపించారు. మరి ఇప్పుడు అల్లు గోరును హైలైట్ చేయడం వెనుక ఏముందో సుకుమార్ చెబితేనే బాగుంటుంది.

# టాలీవుడ్ టార్గెట్ చేసిన ఆలియా..

### ఈమె కోసం బరిలోకి దిగుతున్న బడా హీరోలు

ప్రేమించడం మొదలు పెడితే మన తెలుగు వాళ్ల కంటే బాగా ఎవరూ ప్రేమించలేరు. అందుకే ఒక్కసారి టాలీవుడ్‌లో మార్కెట్ వచ్చిందంటే అది పెంచుకోడానికే ప్రయత్నిస్తుంటారు స్టార్స్. తాజాగా అలియా భట్ ఇదే పనిలో బిజీగా ఉన్నారు. ఈమె కోసం బడా హీరోలతో పాటు హీరోయిన్లు కూడా రంగంలోకి దిగుతున్నారు. మరి అలియా కోసం వస్తున్న ఆ స్టార్స్ ఎవరు..? ట్రిపుల్ ఆర్‌లో కనిపించింది కాసేపే అయినా మంచి ఇంపాక్ట్ ఉన్న పాత్రే చేసారు అలియా భట్. ఈ సినిమాతో టాలీవుడ్‌లోనూ అలియాకు మంచి గుర్తింపు వచ్చింది. ఇదే ఇమేజ్ వాడుకుంటూ తన సినిమాలను తెలుగులోనూ విడుదల చేస్తున్నారు ఈ బ్యూటీ.తాజాగా జిగ్రా సినిమాను తెలుగులో భారీగానే ప్రమోట్ చేస్తున్నారు. పైగా మన బడా స్టార్స్ కూడా హెల్ప్ చేస్తున్నారు. అక్టోబర్ 11న విడుదల కానుంది జిగ్రా. వసన్ బాలా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగులో రానా దగ్గుబాటి విడుదల చేస్తున్నారు. ఆయన ఎంట్రీతో జిగ్రాపై ఆసక్తి పెరిగింది. ఇక ఈ చిత్ర తెలుగు ట్రైలర్ రామ్ చరణ్ విడుదల చేసారు. అంతేకాదు.. దేవర రిలీజ్‌కు ముందు తారక్‌తో కలిసి అలియా భట్ చేసిన ఇంటర్వ్యూ కూడా బాగానే వైరల్ అయింది. తెలుగు నుంచి పూర్తి సహకారం లభిస్తుండటంతో గాల్లో తేలిపోతున్నారు అలియా. తాజాగా జిగ్రా తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు. దీనికి సమంత వస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ఈ మధ్య బయటికి రాని స్యామ్.. జిగ్రా కోసం వస్తే మాత్రం ఫుల్ ప్రమోషన్ ఖాయం. మరి ఇంతమంది సపోర్ట్‌తో అలియా తెలుగులో మాయ చేస్తుందేమో చూడాలి.



# సూర్య కంగువకు సూపర్ క్రేజ్..

### ఓవర్సీస్ పార్ట్‌నర్స్ వివరాలివే



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తున్న కంగువ . శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం సూర్య 42వ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతుంది. బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు.కంగువ రెండు పార్టులుగా రానుండగా.. పార్టు 1 నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది సూర్య టీం. కంగువను నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేయనుందని తెలిసిందే. తాజాగా ఓవర్సీస్‌లో రిలీజ్ చేస్తుందెవరో అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని నార్త్ అమెరికాలో , యూకేలో యశ్ రాజ్ ఫిలిమ్స్ , సింగపూర్‌లో హోం స్క్రీన్, గల్ఫ్ దేశాల్లో విడుదల చేస్తుంది. మొత్తానికి సూర్య మేనియా ఓవర్సీస్‌లో ఎలా ఉండబోతుందో తాజా అప్‌డేట్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**